RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 134 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 20 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



# మన హైస్కూల్లో రేవంత్ ఫెయిల్

- అందుకే కేసీఆర్ పంపించేశాడు
- రాష్ట్రమంతా ఒక తీరుగా ప్రజలు తీర్పునిస్తే హైదరాబాదులో మాత్రం బీఆర్ఎస్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు
- హైదరాబాద్ మహా నగరాన్ని విశ్వనగరంగా మార్చిన బీఆర్ఎస్‌ను అన్ని స్థానాల్లో గెలిపించారు
- మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగిస్తామని ఆయన సతీమణి సునీతమ్మ మీ ముందుకు వచ్చింది.
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది.
- ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమే.

**హైదరాబాద్**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మన దగ్గర రేవంత్ రెడ్డి హైస్కూల్ చదుకున్నాడు. పిల్లగాడు బాగా చదవడం లేదని, ఫెయిల్ అయ్యిండని కేసీఆర్ పంపించేశాడు అని కేటీఆర్ చురుకలంటించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రమంతా ఒక తీరుగా ప్రజలు తీర్పునిస్తే హైదరాబాదులో మాత్రం బీఆర్ఎస్‌ను - మిగతా3లో


# కేసీఆర్ కుటుంబంలో ముసలం



- కవిత వ్యవహారం.. కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమే:
- "ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై భారత రాష్ట్ర సమితి నేతలకే స్పష్టత లేదు
- ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు అన్నారు
- 37 మంది కాదని కేటీఆర్ ఇంకో సంఖ్య చెప్తున్నారు.
- కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు సామాజికంగా బహిష్కరించారు..
- నా మాటలతో లోకేశ్‌కు ఎలాంటి సంబంధం లేదు
- హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం
- "హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు
- నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం
- ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం.
- వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం


**ఢిల్లీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ స్పష్టంగా లేవని పేర్కొన్నారు. "ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై భారత రాష్ట్ర సమితి నేతలకే స్పష్టత లేదు. ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు అన్నారు. 37 మంది కాదని కేటీఆర్ ఇంకో సంఖ్య చెప్తున్నారు. ఇంటికొచ్చిన వాళ్లకు కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా..?" అని సీఎం ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి మూడు బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రపతి నిర్ణయం తీసుకునే గడువు అంశం సుప్రీం కోర్టులో ఉంది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం ఏం చెప్తుందో వేచి చూస్తున్నాం. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మళ్లీ కోర్టుకు వెళ్లాలా? వద్దా? అనేది అప్పుడే నిర్ణయం తీసుకుంటాం" అని సీఎం తెలిపారు. కేసీఆర్ కుటుంబాన్ని - మిగతా3లో




## నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

- మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా?
- ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా?
- ప్రధాని మోదీ-ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం.
- మలేసియా వేదికగా మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు



## అఫ్గాన్ భవిష్యత్తు వారి చేతుల్లోనే

- "అఫ్గాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని చైనా గౌరవిస్తుంది
- అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉంది
- ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదు
- ప్రాంతీయ స్థిరత్వం కోసం సంబంధిత పక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నాం"



# భారత్ దాడి నిజమే

- కొన్ని రోజుల క్రితం జైషే మహమ్మద్ (జేఈఎం) కమాండర్ భారత సైన్యం దాడుల గురించి నిజాలు వెల్లడి
- తాజాగా లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వంతు
- భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దాడిలో తమ ప్రధాన స్థావరం పూర్తిగా ధ్వంసమైందని లష్కరే కమాండర్ ఖాసిం స్వయంగా అంగీకరించడం సంచలనం
- ఈ ఒప్పుకోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అంతర్జాతీయంగా ఇరకాటంలో పాకిస్థాన్

# కేసీఆర్‌ది చాణుక్య వ్యూహం



- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజలకు దూరంగా ఉంటున్నారు.
- ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ బలహీనతలను ఉపయోగించి పార్టీని బలోపేతం, పునర్నిర్మించడంపై దృష్టి పెట్టారు.
- 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారంలోకి వచ్చే వ్యూహం రూపొందిస్తున్నారు
- రేవంత్ రెడ్డి పాలనలో పెరిగిన అసంతృప్తి, ఇరిగేషన్ సమస్యలు, ఆర్థిక సంక్షోభాలు ? ఇవన్నీ కేసీఆర్ దీర్ఘకాలిక ఆలోచనలో భాగమే
- 2023 ఎన్నికల ఓటమి తర్వాత, కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోకి వెళ్లిపోయారు
- ఇది కేవలం ఆరోగ్య సమస్యలు లేదా డిమోరలైజేషన్ కాదు ? ఇది ఒక ఆచరణాత్మక మౌనం.

**హైదరాబాద్**

తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఒక అపార చాణక్యుడిలా గుర్తింపు పొందాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజలకు దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రెండేళ్లు పూర్తి అవుతున్న తరుణంలో కేసీఆర్ మళ్లీ యాక్టీవ్ అవుతున్నారు. ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ బలహీనతలను ఉపయోగించి పార్టీని బలోపేతం, పునర్నిర్మించడంపై దృష్టి పెట్టారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారంలోకి - మిగతా3లో



## పాకిస్థాన్‌కు అగ్రరాజ్యం అమెరికా షాక్

- బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా ప్రకటించాలన్న అభ్యర్థనను అడ్డుకున్న అగ్రరాజ్యం
- పలు ఉగ్రవాద గ్రూపులు ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి
- ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఉద్భవిస్తున్న ఉగ్రవాదం పాక్ ప్రాథమిక జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన
- తమ అభ్యర్థన మేరకు ఆ ఉగ్రసంస్థలపై తగిన చర్యలు

# సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు..!

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం.
- ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు
- ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు.
- మరోవైపు రూ.లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే సీబీఐకి రేవంత్ సర్కార్ అప్పగించిన విషయం విదితమే.
- పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే
- ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.



**హైదరాబాద్**

రేవంత్ రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులో భాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరోవైపు - మిగతా3లో



## అమెరికాలో మాంద్యం ముప్పు

- ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది.
- ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం
- వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు
- కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరుగుతోంది.

# సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం

**బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు..**

**జెండా ఊపి బస్సును ప్రారంభించిన అందేలా శ్రీరాములు**

**జల్ పల్లి,సెప్టెంబర్19(సూర్యరేఖ)** సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలకు చేయాల్సింది చాలా ఉందని,ఇది ప్రారంభం మాత్రమేనని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామానికి ఆరు సంవత్సరాల తర్వాత బస్సు సేవలు ప్రారంభం అయ్యాయని,దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు శుక్రవారం అందేలా శ్రీరాములు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకొని నూతనంగా ప్రారంభమైన బస్సుకు డ్రైవర్, కండక్టర్,గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి,కాషాయ జెండాను ఊపి బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ...సమస్యలను విన్నప్పుడు స్పందించడమే తన బాధ్యత అని అన్నారు.సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలు గత ఆరు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సు లోపాన్ని గుర్తించి,దీనికి పరిష్కారం చూపడం తన కర్తవ్యం అని అన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని,గ్రామ అభివృద్ధి కోసం చాలా చేయాల్సి ఉందని పేర్కొన్నారు.బస్సు ప్రారంభం వలన స్థానికులు విద్యార్థులు,మహిళలు తమ రాకపోగల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతమైన రవాణా పొందగలుగుతారని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ... ఈ కీలక అడుగుకు మార్గం సిద్ధం చేసిన అందేలా శ్రీరాములుకి కృతజ్ఞతలు తెలిపారు.ఆయన చేసిన నిరంతర కృషి, ప్రజా అవసరాల పట్ల చూపిన నిబద్ధత కలంగా నేడు సుల్తాన్ పూర్ ప్రజలకు నూతన బస్సు సేవలు ప్రారంభమయ్యాయని



హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి,కొంతం సంపత్ రెడ్డి,మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి,వరికుప్పల వెంకటేష్,మోతిలాల్ నాయక్, మంగాపతి నాయక్, క్యారగారి అరవింద్ శ్రీనునాయక్ బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్ రఘునాయక్ చైతన్య, సుల్తాన్ పూర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ వసతి గృహాలను పరిశీలించిన జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్..



**చేగుంట,సెప్టెంబర్19(సూర్యరేఖ)** చేగుంట మండలంలోని ఎస్సీ బీసీ, సంక్షేమ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల మౌలిక వసతులు,విద్యా సామర్థ్యాలు,నాణ్యమైన మెనూ తదితర అంశాలపై క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...మండలంలోని అన్ని సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనలో సరైన మరమ్మత్తులు నిర్వహించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం సంబంధిత శాఖ అధికారులు తయారుచేసిన నివేదికల ఆధారంగా మండలంలోని ఎస్సీ,బీసీ వసతి గృహాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అన్ని సంక్షేమ వసతి గృహాల ఆశ్రమ పాఠశాలల వార్డెన్ లు, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, గురుకులాల ఆర్ సిఓలు త్వరలో సమావేశం నిర్వహించుకుని సంపూర్ణ నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారని కలెక్టర్ వివరించారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఆర్ఐ .జయభారత్ రెడ్డి, సంబంధిత వసతిగృహ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు

# నికర లాభాలు ప్రకటించి..కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇవ్వాలి





**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఎదుట మహాధర్నా..**

**మందమర్రి,సెప్టెంబర్ 19(సూర్యరేఖ)** నికర లాభాలు ప్రకటించి కార్మికులకు 35 శాతం లాభాల వాటా వెంటనే ఇవ్వాలని,సొంతింటి సాకారం,పెర్క్స్ పై ఇన్కంటాక్స్,మారుపేర్ల వంటి తదితర డిమాండ్లపై సర్క్యులర్ రూపకంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఏరియా జిఎం కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్, మందమర్రి ఏరియా బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,లు పాల్గొని మాట్లాడుతూ...వారం రోజుల లోపు లాభాల వాట ప్రకటించి 35 శాతం వాట కార్మికులకు ఇవ్వాలని,లేని పక్షంలో ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు.యాజమాన్యం తక్షణమే వాస్తవ లాభాలు ప్రకటించి లాభాల్లో వాటా 35 శాతం ఇవ్వాలని,స్ట్రక్చర్ మీటింగ్లో అవగాహనకు వచ్చిన సొంతింటి సహకారం అమలుకు,పెర్క్స్ పై ఇన్కంటాక్స్ యాజమాన్యమే చెల్లించాలని తదితర అంశాలపై సర్క్యులర్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్,కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథని సుదర్శన్,తిరుపతి గౌడు ఏరియా నాయకులు ఇప్పకాయల లింగయ్య సోమిశెట్టి రాజేశం,కంది శ్రీనివాస్,పెద్దపెల్లి బానయ్య,సివి రమణ,ఎగ్గేటి రాజేశ్వరరావు ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,గోపతి సత్యనారాయణ రాజేష్ కుమార్ యాదవ్,సివి రమణ,పిట్ కార్యదర్శుల గాండ్ల సంపత్,మీనుగు లక్ష్మీనారాయణ,గొల్ల శ్రీనివాస్,సిహెచ్ పి శర్మ, కందికట్ల ఓదెలు,ప్రేమ్లాల్ సట్ల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ కథ (ప్రెస్ రిలీజ్ 6వ రోజు)




**రాజేంద్రనగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)**దివ్య గురు శ్రీఆశుతోష్ మహారాజ్ జీశిష్యురాలు సాధ్వీ ఆస్థా భారతి జీ ఆరవ రోజు ప్రసంగంలో భక్త నర్సీజీ జీవిత చరిత్రను విన్నవించారు.కథా మండపంలో నాని బాయి సంబంధించిన మైరా ఉత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. జీవితంలోని ప్రతి రోజును ఉత్సవంగా మలచుకోవడమనే సూత్రాన్ని తెలియజేస్తూ,కథా ప్రసంగాలలో దాగి ఉన్న గూఢ ఆధ్యాత్మిక రహస్యాలను శాస్త్ర సమ్మత శాస్త్రీయ ఆధారాలతో వెలుగులోకి తెచ్చారు.చీకటి గదిలో కూర్చుని కాంతి కాంతి అంటూ జపిస్తే చీకటి పోదన్నారు.అలాగే జీవితంలోని దుఃఖం,ఆందోళన,వైరం,ద్వేషం వంటి చీకటిని కేవలం శబ్ద రూప నామాలను ఉచ్చరించడం ద్వారా తొలగించలేమన్నారు.నిజమైన విమోచనం మాత్రం ఈశ్వరుని యొక్క శాశ్వత నామం ద్వారానే సాధ్యమన్నారు.ఎలా యాంటీవైరస్ ల్యాప్‌టాప్ వంటి పరికరాలను మాల్వేర్ దాడులనుండి రక్షిస్తుందో,ఎలాంటి నష్టం జరగకుండా కాపాడుతుందో,అలాగే ఈ నామం మన మనసును జీవితాన్ని,వ్యక్తిత్వాన్ని వికృతుల నుండి కాపాడుతుందన్నారు.దీనిని ఒక సాధారణ ఉదాహరణతో కూడా అర్థం చేసుకోవచ్చన్నారు.మీరు ఎప్పుడైనా ఖిచ్డీ వండుతున్నప్పుడు పాత్రలో మరిగే పప్పు-బియ్యాన్ని చూశారా?ఆ దినుసుల కలత,అవీ ముందుగా ఎగరడం కనిపిస్తుంది! ఎందుకంటే అవి ఇంకా ముడివి.వేడి తగులుతూ ఉండగా,మెల్లగా అవి ఉడుకుతాయన్నారు.ఉడికిన తర్వాత ఎగరడం తగ్గిపోతూ ఒకానొక సమయానికి పాత్రలో దిగువకు పూర్తిగా శాంతమవుతుందన్నారు.అదే విధంగా నామ స్మరణ ప్రభావంతో కూడా ఇలాంటి ప్రక్రియ కనిపిస్తుందన్నారు.నామస్మరణ ఆవిరి వల్ల మెల్లగా మనసు ఉడుకుతుందన్నారు. ఎగరడం విషయాలపై కుదుపు శాంతమవుతుందన్నారు. పరిశోధనలు చెబుతున్న ఫలితాలను తెలుపుతూ దీనివల్ల మన జ్ఞాపకశక్తి,ఏకాగ్రత,రోగ నిరోధక శక్తి,పనిలో నైపుణ్యం పెరుగుతాయన్నారు.చదువులో ఉద్యోగంలో కూడా లాభం కలుగుతుందని పరమాత్ముని నిజమైన నామం మాటలకు అతీతమైందన్నారు.దాన్ని పలకలేం,చదవలేం రాయలేమని అన్నారు.అది ఆదిస్పందన ప్రతి జీవి శ్వాసల్లో నిరంతరం ప్రవహిస్తోంది.ఎప్పుడైతే సద్గురు కృప వలన ఈ నామం ప్రత్యక్షమవుతుందో,అప్పుడు వెంటనే భగవంతుని దర్శనం కలుగుతుందన్నారు.ఆ శాశ్వత నామం పొందాలని పిలుపునిస్తూ సాధ్వీజీ ఈ పవిత్ర పుణ్య దినం యొక్క కథను ముగించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ వ్యక్తి మృతి..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)**విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు.ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 181 వద్ద జరిగింది. ఉత్తరప్రదేశ్ చెందిన రాంజయ్ కుమార్ శంషాబాద్ లో నివాసం ఉంటూ ఆక్ట్ ఫైబర్ ఇంటర్నెట్ లో పనిచేస్తున్నాడు.కేబుల్ వైర్ బాగు చేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం నుంచి కరెంట్ షాక్ కు గురై గాయాల పాలయ్యాడు .అతన్ని స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అతను మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.

# దేశ అభివృద్ధే ప్రధాన ఎజెండా




**రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** దేశ అభివృద్ధే ప్రధాన మంత్రి మోడీ ఎజెండా అని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వికసిత్ భారత్,ఆత్మ నిర్వర్భారత్, ఆపరేషన్ సింధూర్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ..బీజేపీ పాలనలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టాక అభివృద్ధిలో ఎంతగానో దూసుకుపోయిందన్నారు.ఇదే స్ఫూర్తితో దేశం మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రధాని కృషి చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో సందీప్ ముదిరాజ్,మేకల వనితా రెడ్డి, బాబురావు శ్రీకాంత్ రెడ్డి,బాలకృష్ణ బండారి,రాజశేఖర్ రెడ్డి,పవన్ కవిత సరితరెడ్డి, అంబికా వేణుగోపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2002,2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి






రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల,సెప్టెంబర్19(సూర్యరేఖ)** 2002,2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు -కలెక్టర్లు ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ... 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ మ్యాచింగ్,బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని,రాష్ట్ర వ్యాప్తం గా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కేటగిరీ ఎ-లో 2002,2025 రెండింటి జాబితాలోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని,ఈ చర్య స్పష్టంగా సరిపోలిన కేటగిరీగా పరిగణించబడుతుందని తెలిపారు. కేటగిరీ బి-2002 జాబితాలో పేరు లేదు,కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని,అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి సమర్పించాలని తెలిపారు.కేటగిరీ సిలో 2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుండి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటివారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు. కేటగిరీ డి- 2002లో పేరు లేదు,2004 తరువాత జన్మించిన వారు కానీ,2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు.నిర్దేశిత గడుపులోగా ప్రక్రియపూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పిల్లలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్ర కళ తహసీల్దార్లు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలు,ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం








**మంచిర్యాల,సెప్టెంబర్19(సూర్యరేఖ)** రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఇటీవల రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని,ప్రైవేటు విద్యాసంస్థలకు విజ్ఞప్తి చేయగా,వెంటనే స్పందించిన ప్రైవేట్ విద్యాసంస్థలు,ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 21వ తారీఖున మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,ప్రైవేట్ పాఠశాలల కళాశాలల అధ్యాపకులు,భోధన భోదనేతర సిబ్బంది విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని 200కి పైగా యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఇది సమాజానికి విద్యాసంస్థల సామాజిక బాధ్యతను ప్రతిబింబించే గర్వకారణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అనేకమంది బోధన భోధనేతర సిబ్బంది విద్యార్థులు విశేషంగా పాల్గొనడం ద్వారా రక్తదానం మహెూన్నత సేవ అని నిరూపించారు. రక్తదానం అనేది ప్రాణదానం అని ఒక్కయూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగలదని సమాజంలో అవసరమైన ప్రతీ ప్రాణానికి జీవనదాతగా నిలవగల ఈ సేవలో భాగస్వాములైన వారందరికీ మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల అధ్యక్షులు రమణ రాష్ట్ర ట్రస్మా నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు, సురభి శరత్ కుమార్ వై.బాలాజీ,ఉస్మాన్ పాషా ఎండి.సాదిక్ పాషా ట్రస్మా మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్ డిగ్రీ కళాశాల రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసయ్య యూనివర్సిటీ ట్రెజరర్ ఉదారి చంద్ర మోహన్ గౌడ్,శ్రీహర్ష కాలేజ్ ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి,మిమ్స్ కళాశాలల అధినేత శ్రీనివాస రాజ వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ పెట్టెం మల్లయ్య ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఉత్పత్తులను కొందం,ప్రోత్సహిదం

బండారి రాధిక



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచంలో దేశానికి తగిన స్థానం ఇవ్వాలంటే సకాలంలో మార్పుల్ని తీసుకు రావాల్సిందేనన్నారు.స్వదేశీ స్థానిక ఉత్పత్తులను కొనడం,ప్రోత్సహించడం ద్వారా 'మేక్ ఇన్ ఇండియా..లోకల్ ఫర్ లోకల్' నినాదాలను సాకారం చేయాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బండారి రాధిక కోరారు.ఈ సందర్భంగా బండారి రాధిక మాట్లాడుతూ..జీఎస్టీలో సవరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తాయని,ముఖ్యంగా చిరు వ్యాపారులు,రైతులు,మధ్యతరగతి,మహిళలు యువతకు మేలు కలుగుతుందన్నారు.వంటగది వస్తువులు వ్యవసాయ పనిముట్లు,ఆఖరికి ఔషధాల పైనా మునుపటి కాంగ్రెస్ సర్కారు అధికంగా పన్నులు విధించి,చిన్నారుల చాక్లెట్లనూ వదిలిపెట్టకుండా భారీగా పన్ను వసూలు చేసిందని విమర్శించారు.ఆ కాంగ్రెస్ పాలన కొనసాగి ఉంటే ప్రతి రూ.100 కొనుగోలుపైనా రూ.20-25 పన్ను చెల్లించాల్సి వచ్చేదన్నారు. పేదలు గరిష్ఠంగా పొదుపు చేసేలా,వారి జీవితాలు మెరుగుపడేలా తమ కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు.

**ప్రతి ఇంటిముందూ స్వదేశీ నినాదంతో బోర్డులు..**

'హర్ ఘర్ స్వదేశీ' నినాదంతో ప్రతి ఇంటి ముందూ బోర్డులు ఏర్పాటు కావాలని,స్వదేశీ వస్తు వినియోగాన్ని విద్యార్థి దశలోనే నేర్పాలని చెప్పారు.మన దేశంలో తయారైన వస్తువులు,మన కార్మికుల శ్రమతో రూపొందినవి,మన దేశ మట్టిలోని పరిమళంతో నిండినదే నా దృష్టిలో స్వదేశీ వస్తువుని బండారి రాధిక అన్నారు.

## గంగారంనగర్‌లో రేషన్ కార్డుల పంపిణీ..

కాంగ్రెస్ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్19(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణం గంగారంనగర్ కాల్‌టెక్స్ ప్రాంతంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కాల్‌టెక్స్ ప్రాంతంలో ఉన్న లబ్ధిదారులకు కార్డులు అందజేయబడిన సమయంలో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు మంజూరయ్యాయి, ఇప్పుడు మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్డులు రావడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.కార్డులు అందించిన నాయకుల పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, బండి ప్రభాకర్ ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాడని,ఆయన సేవలు అభినందనీయమని పలువురు తెలిపారు.బండి ప్రభాకర్ నాయకత్వంపై విశ్వాసంతో ప్రజలు ఎప్పుడూ ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమం ముగిసే సమయంలో ప్రజలు జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.బండి ప్రభాకర్ భవిష్యత్తులో చైర్మన్ కావాలన్నది స్థానికుల ఆకాంక్షగా మారింది.

## కొండి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**చేగుంట,సెప్టెంబర్ 19(సూర్యరేఖ)** పొలంపల్లి గ్రామానికి చెందిన కొండి లక్ష్మి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరికి తెలిసిందే.. కొండి లక్ష్మి ఆత్మహత్యకు కారణమైన పంచాయతీ కార్యదర్శి స్రవంతిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు కావడంతో శుక్రవారం పొలంపల్లి గ్రామానికి ఎస్సీ,ఎస్టీ చైర్మన్ కమిషన్ బకీ వెంకటయ్య చేరుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ లక్ష్మికుటుంబ సభ్యులను పరామర్శించి విచారించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగులు తమ పరిధిలో ఉద్యోగాలు చేసుకోవాలని,స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి ఎస్సీ,ఎస్టీ వారిని చిన్నచూపు చూడడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి స్రవంతిని సస్పెండ్ చేసి విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆ కుటుంబానికి ఇవ్వాల్సిన 4 లక్షల 25 రూపాయలు వెంటనే అంది ఇవ్వాలని ఆయన ఆదేశించారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ పరిధిలో మాత్రమే విధులు నిర్వహించాలని, విధులను దుర్వినియోగం చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు.జిల్లా అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి నివేదిక పంపాలని తెలిపారు. మృతురాలి కుటుంబానికి ఏదైతే ఎకరం పొలం ఇస్తామని చెప్పారో అది వెంటనే వారికి ఇవ్వాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్,సిఐ వెంకట రాజాగౌడ్, ఎంపీడీవో చిన్నారెడ్డి,ఎస్సై చేతన్య కుమార్ రెడ్డి, ఎంపీఓ నరేష్,మాల మహానాడు రాష్ట్ర నాయకులు కొండి స్వామి,బాల్ రాజ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## హోం గార్డ్స్ సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

హోం గార్డ్స్ సిబ్బంది కి ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ పంపిణీ



**జగిత్యాల :** :జిల్లాలో పని చేస్తున్న హోం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ అండ్ రెయిన్ కోట్స్ ను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హోమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ ‌ఒ రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.హోమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చుని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సైదులు,హోమ్ హోర్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు

# దసరా సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి





**టీజీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్**

**మందమర్రి,సెప్టెంబర్19(సూర్యరేఖ** విద్యార్థులు దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని అందుకు వారి తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సారించాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ కోరారు.శుక్రవారం పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆమే మాట్లాడుతూ... విద్యార్థులకు దసరా సెలవులు అనంతరం పరీక్షలు నిర్వహించనున్నందున సెలవులను వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించేలా తల్లిదండ్రులు దృష్టి పెట్టి పరీక్షలకు సన్నద్ధం చేయాలని కోరారు.అనంతరం మెగా ప్లాంటేషన్ లో భాగంగా ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులు తల్లిదండ్రులతో ఒక్క మొక్కను నాటించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.అనంతరం గత నెలలో నిర్వహించిన స్కూల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిచిన వారికి వివిధ బాధ్యతలను అప్పగించారు. వీరిలో స్కూల్ కెప్టెన్,హెడ్ గర్ల్,హెడ్ బాయ్,స్పోర్ట్స్ కెప్టెన్ లాంటి బాధ్యతలు అప్పగించి బాధ్యత నిర్మాణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఎస్జిఎస్ సెక్రెటరీ బాబురావు ఎస్జీఎస్ సెక్రటరీ కొమురం జిల్లా వెంకటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే నా లక్ష్యం..

**నియోజకవర్గం అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు..**
**ఇండోర్ స్టేడియం కోసం రూ.10 కోట్లతో మహర్దశ.!**
**నియోజకవర్గంలో రోడ్లు డ్రైనేజీ తదితర పనులకు మరో రూ.10 కోట్లు..**
**క్రీడలకు,మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత..**
**షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే**



**షాద్ నగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** గ్రామాల అభివృద్దే నా లక్ష్యం అని,అందుకోసం ఏ విషయంలోను రాజీ పడబోనని నిధులను సమకూర్చుకునేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల సమీకరణకు ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన మేరకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలో రూ.10 కోట్ల హెచ్ఎండిఏ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వివరించారు.అదేవిధంగా మరో రూ.10 కోట్ల స్టేడియం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.మౌలిక సదుపాయాలతో పాటు క్రీడా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అభివృద్ధి ధ్యేయంగా ఎన్ని కష్టాలు నష్టాలు ఎదురొచ్చిన వాటికి నిలబడి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజ్య లేకుండా తాను కూడా పోరాడుతున్నానని అన్నారు.119 నియోజకవర్గాలలో షాద్ నగర్ నియోజకవర్గానికి విద్య క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

**నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఇలా..**

హెచ్ఎండిఏ నిధుల ద్వారా రూ.10 కోట్లకు సంబంధించిన ఆయా పనుల వివరాలను మీడియా సమావేశంలో శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విడుదల చేశారు.నందిగామ మండలంలో శ్రీనివాసులు గూడలో రూ.20 లక్షలతో సిసి రోడ్లు,అదేవిధంగా కొత్తూరు మండలంలో ఇనుముల్ నర్వలో 9 సిసి రోడ్లకు గాను రూ.90 లక్షలు మంజూరు అయినట్లు వివరించారు.ఇదే మండలంలో ఇనుముల నర్వ నుండి జేపీ దర్గా వరకు 10 బిట్లు కలిపి రూ.1 కోటితో సిసి రోడ్లు పనులు చేపడుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా కొత్తూరు మండలంలోని జహంగీర్ పీర్ దర్గా ఆఫీస్ కాంప్లెక్స్ కోసం రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి మరో రూ.50 లక్షలు,గదుల నిర్మాణానికి మరో రూ.50 లక్షలు ఇదే మండలంలో దర్గాలో జహంగీర్ పీర్ దర్గా, ఇనుముల్ నర్వ దర్గా మధ్య రూ.40 లక్షలతో రోడ్లు,చౌదరి గూడెం మండలంలో గుర్రంపల్లి నుండి రావిరాల మధ్య మూడున్నర కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం,ఇదే మండలంలో రేగడి చిలకమర్రి రోడ్డు నిర్మాణం కోసం రూ.71 లక్షలు,కిషంపేట మండలంలో చౌలపల్లి కేశంపేట మధ్య రూ.70.50 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు మొత్తం రూ.10 కోట్లతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,కొందరు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,చౌదరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు రాజు, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగ్రతి బాలరాజుగౌడ్,నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహయాదవ్, పార్లమెంటరీ నాయకులు పురుషోత్తంరెడ్డి,మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం,నందిగామ మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి,కుమార్ గౌడ్,సింగారం సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సెప్టెంబర్19(సూర్యరేఖ)** సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,లతో కలిసి పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అక్టోబర్ 16వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పర్యవేక్షించాలని విద్యాశాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత,పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణులు తమ వివరాలు నమోదు చేసుకుని సమయానుసారంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు వారి ఇండ్లలోని మగవారికి పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలను సకాలంలో అందించాలని తెలిపారు. సూపర్ వైజర్లు తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని,విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అంగన్వాడీ టీచర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలని,మూత్రశాలలు లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి ఉపాధి హామీ పథకం క్రింద ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పోషణ మాసం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించి పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి సుధాకర్,సి.డి.పి.ఓ. విజయ,రజిత,పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త సౌజన్య,జిల్లా ప్రాజెక్టు సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం..

**అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్థులు..**



**రామాయంపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిజాంపేట మండల కేంద్రంలో ఆర్ వివిఎమ్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ మెగా వైద్య శిబిరంలో కంటి పరీక్షలు,జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ,ఈఎన్టి,ఆర్థో పెడిక్ డాక్టర్ లు రోగులను పరీక్షించి..ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు.ఈ ఆరోగ్య శిబిరానికి మండల తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి,ఎస్సై రాజేష్,ముఖ్య అతిథిగా హాజరై వైద్య పరీక్షలు చేయుంచుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... నిజాంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందన్నారు.ప్రెస్ క్లబ్ సభ్యులు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు తంబలి రమేష్,వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి,అయో శ్రీలత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,బిజెపి పార్టీ నాయకులు నరేందర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండారి చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి సంజీవ్,కార్యదర్శి స్వామి కోశాధికారి ప్రదీప్ రెడ్డి గట్టు ప్రశాంత్ జల పోశయ్య శ్రీనివాస్,ఆర్ వివిఎమ్ డాక్టర్ లు గీతాంజలి, తేజస్విని గ్రీష్మ సిక భూమిక మార్కెటింగ్ మేనేజర్ లక్షణ్,పీఆర్ ఓలు సంతోష్,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి..



**జల్ పల్లి,సెప్టెంబర్19(సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపాలిటీ 7వ వార్డు యాహియానగర్ లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ స్థానిక ప్రజలతో కలిసి విద్యుత్ అధికారులను సంప్రదించారు.ఈ మేరకు విద్యుత్ అధికారులు యాహియానగర్ లో విద్యుత్ సమస్యలపై బస్తీబాట నిర్వహించారు.అక్కడి ప్రజలు విద్యుత్ సమస్యలపై ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు తెలిపారు.విద్యుత్ స్తంభాలకు వైర్లు లేకపోవడం,కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు లేకపోవడం,రాత్రి సమయాలలో స్ట్రీట్ లైట్స్ వెలగకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.అక్కడ నెలకొన్న విద్యుత్ సమస్యలపై స్పందించిన విద్యుత్ అధికారులు ఎస్ఈ శ్రీరామ్ మోహన్,డిఈ గోపాలకృష్ణ,ఏడిఈ శంకర్ దృష్టి సారించి,సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,లైన్మెన్లు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణ ప్రతిభకు ప్రశంసా..




**జల్ పల్లి,సెప్టెంబర్19(సూర్యరేఖ)** విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహేశ్వరం ఎస్ఓటీ ఎస్సై ఎ.ఎ.రాజుకు రాచకొండ పోలీస్ కమీషనరేట్ నేరెడ్మెట్ లో శుక్రవారం రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్, చేతులమీదుగా పోలీస్ సేవా పతకాలను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాల ద్వారా గుర్తిస్తారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం 2025,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ (జూన్ 2,2025) సందర్భంగా పథకాలు వచ్చిన వారికి ఉత్తమ సేవ,సేవ పథకాలు అందజేయడం జరిగిందన్నారు.పోలీసు శాఖలో విధులు నిర్వహించడం,అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పతకాలు స్వీకరించడం ఆనందదాయకమని,ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావంతో పని చేయాలన్నారు.

# వికలాంగులకు తీరినా కష్టాలు.. నియోజకవర్గంలో సదరం కార్యాలయం.!

**అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభం..**
**పట్టుపట్టి సాధించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


**షాద్ నగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** వివిధ శారీరక సమస్యలతో బాధపడే వికలాంగులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరుడు ఆ ఇబ్బందిని గుర్తించి ఇకముందు అలాంటి ఇబ్బంది రాకూడదనె పెద్ద మనసుతో అలోచించి అటు ఉన్నత స్థాయి అధికారులతో ఇటు ప్రభుత్వంతో మాట్లాడి చివరకు నియోజకవర్గానికి సదరం క్యాంపు కార్యాలయానికి అనుమతులు తీసుకొచ్చి అందరి ఇబ్బంది తొలగించి మరోసారి నియోజకవర్గం ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్నారు. గతంలో సదరన్ కు వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి..అలాంటి సదరన్ ను షాద్ నగర్ నియోజకవర్గం ముంగిటకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీసుకువచ్చారు.శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గతంలో పలుమార్లు వికలాంగులు



వేరే ప్రాంతాలలో సదరన్ కు వెళ్లేందుకు ఇబ్బంది పడుతుంటే తానే స్వయంగా వాహనాలు ఏర్పాటు చేసి పంపించడం జరిగిందన్నారు.వారి కష్టాలను చూసి సదరన్ కచ్చితంగా ఇక్కడ ఏర్పాటు చేయాలని,తాను అసెంబ్లీలో మాట్లాడినట్లు గుర్తు చేశారు.ఈ మేరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి సాధించుకున్నట్లు తెలిపారు.తాజాగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారికి జిల్లా కలెక్టర్ సూచన ద్వారా ఎందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి.కాగా,సదరం కార్యాలయం కోసం అక్టోబర్ లో దీనిని ప్రారంభించి అందుబాటులోకి తేనున్నట్లు ఆయన వెల్లడించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీసుకున్న నిర్ణయం పట్ల వికలాంగుల సంఘాల ద్వారా హర్షం వ్యక్తం అవుతుంది..

# వంతెన మరమ్మతులు,రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్





**మెదక్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** మక్తా భూపతిపూర్ దారిలో పుష్పల వాగు వంతెన మరమ్మతులు తక్షణమే పూర్తి చేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని,ఇసుక మేటలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం నాయకులు,రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెలలో భారీ వర్షాల కారణంగా పంట పొలాలు ఇసుక మేటలతో కప్పబడి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. నష్టపరిహారం ఇవ్వకపోతే రైతుల పరిస్థితి మరింత దారుణ మవుతుందని హెచ్చరించారు. అలాగే,పుష్పల వాగు వంతెనకు 23 రోజులుగా మరమ్మతులు జరగకపోవడంతో ఏడు గ్రామాల ప్రజలు మూడు రెట్లు ఎక్కువ దూరం తిరుగుతూ ప్రయాణం చేస్తున్నారని కూరగాయలు రోజువారీ కూలీలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకపోతే పార్టీ తరఫున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రాయినిపల్లి ప్రాజెక్టు కింద కొట్టుకుపోయిన కాలువల మరమ్మతులు వెంటనే చేపట్టాలని రైతులకు సాగునీరు అందించేందుకు నాలుగు 10 హెచ్‌పీ మోటార్లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ కాల్వల ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు.లేకుంటే 2,500 ఎకరాల పంట నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు అంజ గౌడ్,పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్,భీమరి,కిషోర్,కో-కన్వీనర్లు కృష్ణగౌడ్ లింగారెడ్డి ఇతర నేతలు కిష్టయ్య గట్టయ్య, ప్రభురెడ్డి సిద్దయ్య షాకీర్ మోహన్ నాయక్ రవీందర్, బాలేష్ నాగమల్లు శంకరయ్య చక్రం నాగరాజు కండెల రవి ఎంబిపూర్ మహేష్ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్లతో పటు పరిసరాలు శుభ్రం చేసి లైట్లను ఏర్పాటు చెయ్యండి

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్19 (సూర్యరేఖ)** దేవి నవరాత్రులు,బతుకమ్మ సంభరాలు,బతుకమ్మ నిమర్జనం కోసమై బతుకమ్మ ఘాట్లను,మూసి మెట్ల మరమ్మత్తులు చేపట్టాలని,వాటి పరిసరాలను శుబ్రపరిచి,ప్రధాన రహదారులతో పాటు బతుకమ్మ ఘాట్,ల వద్ద,మూసి మెట్ల పరిసర ప్రాంతాల్లలో ఫోకస్ లైట్లను ఏర్పాటు చేయవలసిందిగా శివ శంకర క్రాంతి సేవ సమితి,క్రాంతి భవన్ అధ్యక్షులు పడాల అనంత కృష్ణ ప్రతినిధులు పాశం ప్రణయ్ రామ్,వివేక్ రావుల,ప్రవీణ్ తదితరుల బృందంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతిని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పడాల అనంత కృష్ణ మాట్లాడుతూ...కార్వాన్ కేసరీ హనుమాన్ మందిరం వద్ద మూసిలోని బతుకమ్మ ఘాట్ మెట్ల మరమ్మత్తు చేయించాలని పరిసర ప్రాంతాలలో గల ముళ్ళ చెట్లు నరికించి ప్రధాన రహదారులు,ఆయా బస్తీల రహదారులల్లో వీధి లైట్ల ఏర్పాటు చేయవలసిందిగా కోరడ జరిగిందన్నారు.9 రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ ఆటపాటల సంభరాలలో భక్తులు రోగాల భారిన పడకుండా కేసరి హనుమాన్



ఆలయం దెగ్గర ముసి నీళ్లలో ఉన్న చెత్తను తొలగించి దోమల నివారణ కోసం మందును పిచికారీ చేయాలని సూచించారు. భస్తీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లుట,వీథిలైట్ల మరమ్మత్తులు 500 వందల తాత్కాలిక లైటింగ్ ఏర్పాట్లు చేయాలని కోరడం జరిగిందన్నారు. బతుకమ్మల నిమర్జనానికి బతుకమ్మఘాటులకు బంజవాడి హనుమాన్ గల్లి ఏకలవ్యబస్తీ అమలాపూర్ జోషీవాడ దర్యాబాగ్ న్యూగంగానగర్ అప్పర్ బస్తీ,సబ్జీ మండి,ఇన్షైడ్ కార్వాన్ తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు భక్తులు పేద్ద సంఖ్యలో వస్తారని వెల్లడించారు.కావున సౌకర్యార్థం మెట్ల మరమ్మత్తులు మౌళిక వసతులు కల్పించాలని పడాల అనంత కృష్ణ కోరారు.

## మహిళ మోర్చ అధ్యక్షురాలు కేంసారం సరళ ఆధ్వర్యంలో ఆత్మ నిర్బర్ కార్యక్రమం..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ లంగర్ హౌజ్ డివిజన్ మహిళ మోర్చ అధ్యక్షురాలు కేంసారం సరళ ఆధ్వర్యంలో లంగర్ హౌజ్ లోని క్రాంతి హైస్కూల్ ఆవరణలో విద్యార్థులతో ఆత్మనిర్బర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హైద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్ర సేనరెడ్డి,అతిధులుగా డివిజన్ అధ్యక్షుడు దొమ్మటి శ్రీకాంత్,మాజీ అధ్యక్షుడు నాగేంద్రప్రకాష్ రెడ్డి,లు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రొత్సాక బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి వరాల భాస్కర్,కన్వీనర్ గోవర్ధన్,కైశెట్టి శ్రీనివాస్ రావు,చంద్ర శ్రీనివాస్,ప్రసాద్,పాండు,చెరుకుల సంతోష్, అమంచి శ్రీకాంత్,భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## తుల్జాభవాని అమ్మవారి ఉత్సవాల కరదీపిక ఆవిష్కరణ..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్19(సూర్యరేఖ)**కార్వాన్ మరాఠా బస్తీ ప్రాంతంలో గల మహిమాన్విత తుల్జాభవాని ఆలయంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించు నవరాత్రి ఉత్సవాల కరదీపిక ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తుల్జాభవాని ఆలయ చైర్మన్ పరమేష్ తాండేకర్,అతిధులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ యాదవ్,లు హాజరై అమ్మవారి నవరాత్రుల పూజల కరదీపిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...9 రోజులు వివిధ రూపాలలో కొలువుదీరి అమ్మవారి పూజలు,అనంతరం తీర్థ ప్రసాద వితరణ,ఘనంగా మాత జాగరణ,అన్న ప్రసాద వితరణ జరుపనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,అమ్మవారి సేవకులు మోహన్,శ్రీనివాస్ సాగర్,గులాబ్ భాయి,మాలతి భాయ్,లలితా బాయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి..



**ఉప్పల్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దంటూ ఈ నెల23వ తేదీన మంగళవారం అంజయ్య భవన్ లేబర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఉప్పల్ లారీల అడ్డ దగ్గర లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పి.గంగారాం మాట్లాడుతూ...ప్రభుత్వమే లేబర్ ఆఫీసర్ లే వెల్ఫేర్ బోర్డు స్కీంలను చూసుకోవాలని,ప్రైవేటు వాళ్లకు ఇవ్వద్దని డిమాండ్ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని జీవో నెంబర్ 12ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించి బోర్డు నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని,పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కి వెంటనే నిధులు విడుదల చేసి స్థానిక అడ్డాల దగ్గర కనీస అవసరాలు షేడ్స్,మంచినీళ్లు,టాయిలెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు.భవన నిర్మాణ రంగ కార్మికులకు డబల్ బెడ్ రూమ్స్ ఇండ్లు,60 ఏళ్లు నిండిన కార్మికునికి ప్రతినెల పదివేల రూపాయలు పెన్షన్,ల వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, లేబర్ కమిషనర్ ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు నాయకులు రమేష్,లక్ష్మణ్,ప్రసాద్,నాగరాజ్,కృష్ణారెడ్డి,వీరేష్, రవి,శ్రీనివాస్,నారాయణ,రాజు,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని కమిటీ హాల్, పార్క్ నిర్మాణం చేయాలి





**జిల్లా కలెక్టర్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ,ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్,తో మర్యాదపూర్వకంగా కలిశారు.మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కలెక్టర్,కు విన్నవించారు. నెహ్రూనగర్ కాలనీకీ ఎదురుగా ఎన్ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టిఎస్ఐఐసి సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం44,45లో ఎన్ఎఫ్ సి వారు వదిలినటు వంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలం కబ్జాల గురవుతుందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఆ స్థలాన్ని అప్పట్లో టిఎస్ఐఐసి మౌలాలి ఐలా వారికీ ప్రభుత్వం అప్పగించడం జరిగింది. నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని,స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు పార్కును అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని,స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కలవడం జరిగిందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఎన్ఎఫ్ సి అనుకోని కడుతున్న ప్రవారీ గోడని ఆపాలని ఆయన కలెక్టర్ ని కోరారు.కలెక్టర్ ను కలిసిన వారిలో బోదాసు లక్ష్మి నారాయణ,నాగారం బాబు,దుర్గయ్య,నాగారం చంద్ర శేఖర్,రాపోల్ శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# రైతులను పీడిస్తున్న యూరియా బస్తా

**యూరియా బస్తా కోసం క్యూలైన్ లో పడిగాపులు కాస్తున్న రైతులు..**




**నిజాంపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)**రైతులు యూరియా కోసం పడిగాపులు తిప్పలు కొత్తది ఏమి కాదు.? నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రాత్రి నుండి రైతులు యూరియా కోసం రైతు వేదిక వద్ద పడిగాలులు కాస్తున్నారు. శుక్రవారం ఉదయం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,స్థానిక ఎస్ఐ రాజేష్,పోలీస్ పహారా మధ్య యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలో 15 రోజుల నుండి యూరియా రాకపోవడంతో చుట్టుముట్టు గ్రామాల ప్రజలు నస్కల్ గ్రామానికి చేరుకుని రాత్రి నుండి క్యూలైన్లో నిలబడి వర్షాన్ని లెక్కచేయకుండా యూరియా బస్తా కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం దారుణమని రైతులు వాపోతున్నారు. వరి పంటకు చివరి దశలో యూరియా దొరకపోవడంతో పంటలను నాశనం చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం రైతులకు టోకెన్లు జారీ చేసి క్యూ పద్ధతిలో రైతుకు ఒక యూరియా బస్తాను అందించిన ఒక్క యూరియా బస్సు ఏం చేసుకోవాలంటూ బాధతో వెళ్లిపోయారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**



**ఉప్పల్,సెప్టెంబర్19 (సూర్యరేఖ)** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు శుక్రవారం జిహెచ్ఎంసి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి పలు కాలనీలలో ఆమె విస్తృతంగా పర్యటిస్తూ వర్షాకాలంలో నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకొని దోమల నివారణకు రసాయనాలను పిచికారి చేయించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు కూడా వారు నివసిస్తున్న పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత వారిపై ఉన్నదని జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బంది కూడా డెంగ్యూ జ్వరాలు వస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో గుర్తించి రసాయనాల పిచికారీ కచ్చితంగా క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్ రెడ్డి, సూపర్వైజర్ అజయ్ ఎంటమాలజీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో గ్రామసభ




**నిజాంపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు.గ్రామ కార్యదర్శి ప్రేమ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామంలో చేసిన పనులు,వాటి వివరాలను చదివి వినిపించారు.ప్రభుత్వ నిధులు సకాలంలో రాకపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులను త్వరలోనే పూర్తిచేస్తామని గ్రామ కార్యదర్శి వివరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కైలాస్ దయాకర్,మధుసూదన్ రెడ్డి,రాజేందర్,సిద్ధ రాములు,అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**నిజాంపేట,సెప్టెంబర్19 (సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం ఆర్విఎం హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రాజిరెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆర్విఎం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ థైరాయిడ్,ఇలాంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించడం జరిగిందని తెలిపారు.ఈ వైద్య శిబిరానికి కృషి చేసిన నిజాంపేట ప్రెస్ క్లబ్ టీం సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్విఎం హాస్పిటల్ డాక్టర్లు గ్రీష్మిక, తేజస్విని భూమిక గీతాంజలి ప్రముఖ సంఘ సేవకులు గట్టు ప్రశాంత్ జర్నలిస్ట్ సభ్యులు బండారి చంద్రయ్య సంజీవ్ చంద్రకాంత్ గౌడ్,బండారి సిద్ధ రాములు కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కోమ్మట బాబు,వినోద్ నాయక్ ఎల్లంయాదవ్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ నాయిని లక్ష్మణ్,బట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పర్యవేక్షించిన జెడ్పీ సీఈఓ ఎల్లయ్య




**నిజాంపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల పనులను శుక్రవారం జెడ్పీ సీఈఓ ఎల్లయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు సొంత స్థలంలో ఇండ్లను కట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఇండ్ల నిర్మాణం త్వరతగతిన పూర్తిచేసుకొని విడుదలవారీగా రూ.5 లక్షలను పొందాలని లబ్ధిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి గ్రామ కార్యదర్శి నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో "మా"కే నామ్ పర్ ఏక్ పెడ్ కార్యక్రమం..



**నిజాంపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం గ్రామంలో శుక్రవారం మండల ఎంపిడిఓ రాజిరెడ్డి నగరం గ్రామంలో గల ఎంపీపీఎస్ స్కూల్ లో "మా"కే నామ్ పర్ ఏక్ పెడ్ (తల్లి పేరు మీద ఒక మొక్క)కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.అలాగే గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించారు, అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరగా ఇండ్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, హౌసింగ్ ఏఈ సంధ్య,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉమారాణి ఉపాధ్యాయులు వెంకటేష్,కల్పన, స్రవంతి,గోపి,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాధారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రెండవ రోజు "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం విజయవంతం..



**హైదరాబాద్,సెప్టెంబర్19 (సూర్యరేఖ)**ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాధారం గ్రామంలో జరుగుతున్న 7 రోజుల ప్రత్యేక శిబిరం రెండవ రోజు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు"స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రజా ప్రదేశాలు, వీధులు కమ్యూనిటీ ప్రదేశాలను శుభ్రం చేశారు. మొత్తం 45 మంది వాలంటీర్లు, ఒక ప్రోగ్రామ్ ఆఫీసర్ పాల్గొని గ్రామంలో శుభ్రతా కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ... శుభ్రత ప్రతి ఒక్కరి కర్తవ్యం మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని పేర్కొన్నారు.గ్రామస్తులు విద్యార్థుల ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ సిబ్బందికి మెమోలు జారీచేయాలి.

**మున్సిపల్ కమిషనర్,కు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి,సెప్టెంబర్19(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపాలిటీలోని వినాయక నగర్ 15వ వార్డులో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు మొదలగు వాటిని అత్యవసరంగా పునరుద్ధరణకు ఎస్డిఆర్ఎఫ్ క్రింద మంజూరు ఇచ్చిన పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు.శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించని కారణంగా సీరియస్ గా పరిగణించి వెంటనే సంబంధిత ఏరియా సానిటరీ జవాన్,ఇన్స్పెక్టర్లకు 24గంటలలో సమాధానం తెలియజేయుటకు షోకాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్,వర్క్ ఇన్స్పెక్టర్లు,శాంటె ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బద్దం మహిపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన బద్దం మహిపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్వాన్ విశ్వేశ్వర్ నగర్ లోని శ్రీకృష్ణ భవన్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ ప్రముఖులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ...75 ఏళ్ల వయసులో దేశ భవిష్యత్తు,ప్రజల సంక్షేమంకోసం పాటుపడుతున్న దేశ ప్రధాని నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ నాయకులు అశోక్ యాదవ్,అన్ను యాదవ్,శివరత్నం రాజా సందేశ్ యాదవ్,మధుసూదన్ యాదవ్,డి.శ్రీనివాస్ తదితరులు సన్మానించారు.

## వర్క్ పీపుల్ స్పోర్ట్స్‌గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నియర్ బై ఈవెంట్..





**మందమర్రి,సెప్టెంబర్ 19 (సూర్యరేఖ)** 61వ వార్షిక క్రీడాల్లో భాగంగా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నియర్ బై ఈవెంట్,ను ఏరియాలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక సిఈఆర్ క్లబ్,లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్,బ్రాంచ్ సెక్రటరీ సైలంద్ర సత్యనారాయణ,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి ఎం.డి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి ఏడాది బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు.ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీరదృఢత్వానికి తోడ్పడతాయని అన్నారు.ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి (సీనియర్ పి.ఓ,జియం ఆఫీస్)ఎం.కార్తీక్,అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ,శాఖ శ్రీను,జనరల్ కెప్టెన్,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు 40 శాతం లాభాల్లో వాటా ఇవ్వాలి

**టిఎన్టియుసి డిమాండ్**

**బెల్లంపల్లి,సెప్టెంబర్19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియాలో ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి టి.మణి రామ్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సింగరేణి అభివృద్ధికి కార్మికులే పునాది అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 69.06 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేసి 96 శాతం లక్ష్యాన్ని సాధించారని తెలిపారు.ఇది రికార్డు స్థాయిలో డిశ్పాచ్ చేశారని పేర్కొన్నారు. సంస్థ నికర లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం వాటా వెంటనే ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులకు కూడా ఈ లాభాల్లో భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చెల్లింపు తేదీ ఖరారు చేయాలని కోరారు.కొత్త బదిలీ విధానం రద్దు చేయాలి,సొంత ఇల్లు పథకం అమలు చేయాలి, కనీస వేతన చట్టం ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు రూ.26వేలు కంటే



తక్కువగా వేతనం కాకూడదని, ఖాళీగా ఉన్న క్వార్టర్లు పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎన్నికల హామీ ప్రకారం కొత్త భూగర్భ గనులు ప్రారంభించాలని ఆదాయపు పన్ను రద్దు చేయాలని,పనిలోనుండి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎన్టియుసి నాయకుల డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 24న గోలేటి జిఎం కార్యాలయం ఎదుట ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రపంచ శక్తిగా భారత్ మారుతోంది





**నరేంద్రమోదీ కృషితో ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీ..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** భారత ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న పలు సంస్కరణలతో భారతదేశం అగ్రరాజ్యాలతో పోటీపడేలా ముందుకు వెళుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా మహిళా మోర్చా ఆధ్వర్యంలో సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఆత్మనిర్భర్ భారత్,వికసిత్ భారత్ ఆపరేషన్ సింధూర్ అంశాలపై పద్మశాలిపురంలోని సాయి గ్రామర్ హైస్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు డ్రాయింగ్ పెయింటింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతల బహుమతి ప్రధానోత్సవంలో తోకల శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వికసిత్ భారత్, ఆత్మ నిర్భార్ భారత్,ఆపరేషన్ సింధూర్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వదేశీ వస్తువులే కొనాలని,స్వదేశీ విక్రయ దారులకు మన మంతా మద్దతు ఇవ్వాలనేది ప్రధాని నరేంద్రమోదీ ఆశయం అన్నారు.భారత ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదినం పురస్కరించుకొని పార్టీ పిలుపుమేరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ సేవ,రక్తదానం తదితర కార్యక్రమాలు 15 రోజులపాటు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే సాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించామన్నారు.ఈ పోటీలలో సాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు160 మంది వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్నారని ఆయన ప్రశంసించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుతలక్ష్మి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ భాజాపా అధ్యక్షులు పాండుయాదవ్,సాయి గ్రామర్ హైస్కూల్ యాజమాన్యం ఏపి చారి శ్రీలక్ష్మి,డాక్టర్ ఫణివిజ్ఞాన్ ఉడుతలక్ష్మి,పార్టీ నేతలు అడికే జనార్ధన్ నర్సిరెడ్డి చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి ధనలక్ష్మి, తిరుపతమ్మ జయంతి ప్రభావతి భాగ్య పూజ, తదితరులు పాల్గొన్నారు.

**పోటీలలో గెలుపొందిన విజేతలు...**

వ్యాసరచన పోటీలో జి.కార్తీక్,(9వ తరగతి), సుజల్ సింగ్(8వ),ఎం.అఖిల (10వ),ఎం.అర్చన (8వతరగతి )..చిత్రలేఖనం పోటీలలో బి.నవ్య (6వ), ప్రత్యూష (8వ)దేవి ప్రసాద్ (8వ), సిహెచ్. అక్షిత(10వ),మనోవికాస్ (8వ తరగతి ) బహుమతులు సాధించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కేఎల్ రెడ్డినగర్ వాసులు

**ఉప్పల్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లోని కే.ఎల్.రెడ్డినగర్ కాలనీ, మేప్లవర్ పార్క్ లైన్,లో నూతన డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణంకై సుమారు రూ.17లక్షలు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చెరువుతో మంజూరైన సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కప్పర సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మల్లాపూర్ డివిజన్ కి అధిక మొత్తంలో నిధులు మంజూరు అవుతున్నాయని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.కాలనీవాసులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురాగా ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు



తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెమిలా భేగం శ్రీనివాస్,ఫాసుదిన్, మనోహర్,ఎస్ వి.కిట్టు జానీభాయ్ జోష్,శ్రీనివాస్ రెడ్డి,పర్వతాలు ఉపేందర్ రెడ్డి,కయామ్,ఫిరోజ్, మైథిల్ అనుకాలనీ వాసులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి




జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి,సెప్టెంబర్19(సూర్యరేఖ)**ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ తాము చేసే ప్రతి పనికి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన తహసిల్దార్ సతీష్ కుమార్ ,తో కలిసి రిజిస్టర్లు,రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వివిధ సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని,అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిజాయితీగా ప్రజలకు జవాబుదారీగా,బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు.అధికారులు పారదర్శకంగా పనిచేస్తూ ఎల్లప్పుడూ సేవ చేయాలని,అప్పుడే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతాయని అన్నారు. జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియలో భాగంగా పనులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు.వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల,మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు రిజిస్టర్లు పరిసరాలను పరిశీలించారు.ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.ఉపాధ్యాయులు విధులలో సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. వెంకటాపూర్ గ్రామంలో క్రీడ ప్రాంగణం నర్సరీలను సందర్శించి మొక్కల సంరక్షణపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ తో పాటు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.సతీష్ కుమార్ శర్మ, ఎంపీఓ ఎం.సత్యనారాయణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి,పంచాయతీ సెక్రెటరీ కె.ప్రశాంత్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీజీ దార్శనికత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు జాతీయ కార్యశాల కార్యక్రమం విజయవంతం




**ఉప్పల్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన గాంధీజీ దార్శనికత సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు అనే జాతీయ కార్యశాల కార్యక్రమాన్ని డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డా.కుమార్ మొలుగరంచే విగ్రహావిష్కరణ జరిగింది. జాతీయ కార్యశాలని తెలంగాణా ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ఆచార్య ఇటికాల పురుషోత్తం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఛైర్మన్ డా.గున్న రాజేందర్ రెడ్డి,గాంధీ జ్ఞాన కేంద్రాల సమన్వయ కర్త డా.గాంధారి ప్రభాకర్,లు పాల్గొన్నారు.ఆర్య వైశ్య కమీషన్ ఛైర్మన్ కాల్వ సుజాత,గాంధీ నేచురోపతి మెడికల కళాశల ప్రిన్సిపాల్ ఎంవి మల్లికార్జున్,డా.ఎం.మహేశ్వర్ ఎన్ఐఎన్ నుండి, జె.ఎన్.టి.యు.నుండి ఆచార్య బి.క్రాంతికుమార్ ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా.నాగసూరి వేణుగోపాల్,సెట్విన్ ఎండి. డా.కె.వేణుగోపాల్, డా.బి.నాగేశ్వర్ రావు, కాలుష్య నియంత్రణ మండలి నుండి,ఆచార్య డా.బ్యాస మోహరానా టిస్ హైదరాబాదు కేంద్రం నుండి, ఆచార్య ఇ.విద్యాసాగర్ ఉస్మానియా నుండి విచ్చేసి ప్రసంగించారు.గాంధీజీ నియమాలతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కుమార్ మొలుగరం ఉద్ఘాటించారు.సదస్సు ఆవిష్కర్త ఆచార్య ఇ.పురుషోత్తం మాట్లాడుతూ...నేటి తరానికి గాంధీ రోల్ మోడల్ అని కీర్తించారు. డా.గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం గ్రామీణాభివృద్ధి నైతిక జీవనం మితాహారం వంటి గాంధీ సూత్రాలు అందరూ పాటించాలని కోరారు.సాదాసీదా జీవన విధానం, మిత వినియోగం,పారిశుధ్యం గాంధీజీ సూత్రాలని గాంధారి ప్రభాకర్ తెలియజేశారు. అక్టోబర్ పది నుండి జరుగబోవు సుస్థిర జ్ఞిన సదస్సులు విజయవంతం చేయాలని శ్రీమతి కల్వ సుజాత కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ..విద్యార్థులంతా గాంధీ అశయాలతో సేవారంగంలో రాణించాలని కోరారు. సదస్సు సంచాలకులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతీ విద్యాసంస్థకీ గాంధీ నియమావళిని పరిచయం చేస్తామన్నారు.

## బెల్లంపల్లి,ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు

**బెల్లంపల్లి,సెప్టెంబర్19(సూర్యరేఖ)**తెలంగాణ సంస్కృతిలో అతి ముఖ్యమైన బతుకమ్మ పండుగను శుక్రవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో హర్షోత్సాహాలతో నిర్వహించారు. ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేశాం.. కళాశాల మైదానంలో పెద్ద షామియానా వేసి ,రంగురంగుల పూలతో విద్యార్థినులు,మహిళా అధ్యాపకులు కలిసి బతుకమ్మలను అలంకరించాం అనంతరం ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ కొబ్బరి కాయ కొట్టి ఆట ప్రారంభించారు. అప్పటినుంచి “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..”అంటూ పాటలు పాడుతూ అందరం కలిసి ఆడిపాడాం.. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో చక్కగా సిద్ధమై,పాటలకు అనుగుణంగా చిందులు వేస్తూ అందర్నీ ఆకట్టుకున్నారు.పురుష విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం విశేషం..ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ...ఇలాంటి సంబరాలు ప్రతి ఏడూ



మరింత ఉత్సాహంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎం.ఏ.రేష్మ సూపరింటెండెంట్ పుప్పాల శ్రీనివాస్ అధ్యాపకులు భోజనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.చివర్లో బతుకమ్మలను పోచమ్మ



చెరువులో నిమజ్జనం చేసి కార్యక్రమాన్ని ముగించడం జరుగుతుందన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి..

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నాగల్ గిద్ద,సెప్టెంబర్19(సూర్యరేఖ)** మోర్గి మోడల్ బాలికల వసతి గృహాన్ని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సందర్శించి సమస్యలను విద్యార్థుల అడిగి తెలుసుకున్నారు.మండల పరిధిలోని మోర్గి మోడల్ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యతో పాటు ఇతర సమస్యలు విద్యార్థినిలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు అనంతరం ఆయన మాట్లాడుతూ ..విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాగా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి వసతి గృహాన్ని స్థానిక అధికారులతో కలిసి సందర్శించి విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.అనంతరం సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ...విద్యార్థుల సమస్యను పరిష్కరిస్తామన్నారు.ఆమె వెంట ఇంచార్జ్ తాసిల్దార్ శివకృష్ణ, ఎంపీడీవో మహేశ్వరరావు,అధికారులు తదితరులు ఉన్నారు.

## సింగర్ బేస్ హనుమాన్ భగవాన్ బలరాం జయంతి వేడుకలు..




**నారాయణపేట,సెప్టెంబర్19 (సూర్యరేఖ)** నారాయణపేట పట్టణంలోని సింగర్ బేస్ హనుమాన్ దేవాలయం దగ్గర శుక్రవారం భక్తులు,రైతులు భగవాన్ బలరాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్వామి వారి జయంతి పురస్కరించుకొని ఈ సందర్భంగా వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై పలువురు రైతులు మాట్లాడుతూ...రైతులందరూ ఐక్యమత్యంతో ఉండి రైతు సమస్యలను సంఘటితంగా పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రతినెల రైతులకు వ్యవసాయంలోని కొత్త పద్ధతులను అవగాహన కల్పించాలని,సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,రైతులకు మంచి దిగుబడి ఇచ్చే వంగడాలను విత్తు కోవాలని సూచించారు.సాటి రైతులను ఆర్థికంగా పైకి తేవాలన్న ఉద్దేశంతో అందరు కలిసికట్టుగా పనిచేయాలని రెవెన్యూ విద్యుత్ వ్యవసాయ ఉత్పత్తులు,విత్తనాల సమస్యలపై సమావేశం నిర్వహించారు. రైతులందరూ అధిక దిగుబడులు సాధించాలని,మద్దతుధరలు లభించాలని,ఈ అంశాలపై పూజలు చేయడం జరిగిందని రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి,బాలప్ప ఆకుల వెంకటప్ప,తంబు విశ్వనాథ్ రెడ్డి,గొడుగు లక్ష్మీనారాయణ,అంజయ్య యాదవ్,బాపనపల్లి రాము, సింగారం నరసింహులు,పగిడిమర్రి మన్నే నాగార్జున,భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యుడు మిస్కిన్ సంతోష్,జంగిటి శ్రీను,గుండోల కిష్టప్ప,బొడ్డె మోల శ్రీను,మాజీ ఉపాధ్యక్షుడు కొనెగి వెంకటరెడ్డి,కొస్గి వెంకటరెడ్డి ఉమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిమి సంహారక మందు సేవించి వ్యక్తి మృతి..



**ముస్తాబాద్ సెప్టెంబర్ 20 (సూర్యరేఖ)** క్రిమి సంహారక మందు సేవించి వ్యక్తి మృతి చెందిన ఘటన మద్దికుంట గ్రామములో చోటు చేసుకుంది.ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం మద్ధికుంట గ్రామానికి చెందిన కదిరె హరీష్(29) గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై,నిత్యం ఇంట్లో గొడవలు పడుతున్నాడు. దీంతో అతని భార్య విసిగి చెందిన పుట్టింటికి వెళ్ళింది.భార్య 6 నెలలు గడిచిన తిరిగి రాకపోయేసరికి మనస్తాపానికి గురై గురువారం సాయంత్రం తన పొలం వద్ద క్రిమి సంహారక మందు సేవించి మృతి చెందాడని మృతుని తండ్రి నర్సయ్య ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు




**ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు**

**ఉప్పల్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** ఉప్పల్ లో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని మోడీ జన్మదినం నుండి మహాత్మాగాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి,ల జన్మదినం అయిన అక్టోబర్ రెండు వరకు పదిహేను రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రామ్ చందర్ రావు అన్నారు. మహిళా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషమని,ఇలాంటి శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్,సుభాష్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్,తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేట్‌లో దారుణం..కూరగాయల కత్తితో భర్తను పొడిచి చంపిన భార్య



**గండిపేట్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** జీవితాంతం కలిసి ఉంటామని వివాహ బంధంతో ఒక్కటైన జంటలు..క్షణికావేశాలతో తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నాయి.భార్యాభర్తల మధ్య సంబంధాలు రానురాను క్షీణించిపోతున్నాయి. అక్రమ సంబంధాలతో హత్యలు జరుగుతుండగా.. చిన్నచిన్న గొడవుల సమయంలో క్షణికావేశంలో హత్యలు,ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నగర శివార్లలోని కోకాపేట్‌లో దారుణం వెలుగు చూసింది.కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ తన భర్తను కూరగాయల కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపింది.వివరాల్లోకి వెళ్తే...అసోంకు చెందిన కృష్ణజ్యోతి బోరా,భారకా బోరా అనే దంపతులు నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని కోకాపేట్‌లో నివాసం ఉంటున్నారు. దంపతులిద్దరూ స్థానికంగా దినసరి కూలీలుగా పనిచేస్తూ జీవిస్తున్నారు.అయితే గత కొంతకాలం నుంచి భార్యాభర్తల మధ్య ప్రతి దినం ఏదో ఒక విషయంపై గొడవలు పడుతున్నారు. గురువారం రాత్రి కూడా దంపతుల మధ్య వివాదం చోటు చేసుకుంది.దీంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన భార్య సహనం కోల్పోయింది..దీంతో ఇంట్లో ఉన్న కూరగాయలు కట్ చేసే కత్తితో భర్తపై ఒక్కసారిగా విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.తీవ్ర రక్తస్రావంతో భర్త కొట్టుమిట్టాడుతూ గట్టిగా కేకలు వేశాడు. స్థానికులు ఆ ఇంటి వద్దకు చేరుకుని,రక్తపు మడుగులో పడి ఉన్న అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.తీవ్రంగా గాయపడిన భారకా బోరా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు.ఈ మేరకు నారింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతుడి భార్యను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత




**ఎస్ఐ రాజశేఖర్**

**మందమర్రి,సెప్టెంబర్19(సూర్యరేఖ)**
క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన అండర్ 19 బాల బాలికలకు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ (మోడల్) పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం కబడ్డీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై రాజశేఖర్ హాజరై విద్యార్థులకు నిర్వహించిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆట పాటల్లోనూ తగిన నైపుణ్యం సాధించాలన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడా కారులుగా ఎదగాలన్నారు.



అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్ మాట్లాడుతూ... రాష్ట్ర,జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలమేరకు దసరా సెలవుల నేపథ్యంలో కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి,దసరా సెలవుల అనంతరం పరీక్షలు ఉంటాయి కాబట్టి తల్లితండ్రులు పిల్లలపై దృష్టి సారించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేసిన ఎస్సై, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు మాజీద్ ఖాన్,మిలింద్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి..


**లబ్ధి దారురాలు చాకలి సత్తెమ్మ..**



**నారాయణపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలం,తిలేరు గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు సాకలి సత్తెమ్మ శుక్రవారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ..180 గజాల సొంత ప్లాటు ఉందని,అదే స్థలంలో పాత ఇనుప డ్రమ్ము రేకుల గుడిసెలో నివసిస్తున్నానని సాకలి సత్తెమ్మ తెలిపారు.సొంత స్థలము ఉన్నవారికి ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారని గ్రామంలో పలువురు వీధులలో ముచ్చటించుకుంటున్న సంగతి తెలిసిందని, అందుకు నాపై దయవుంచి ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సాతెలి సత్తెమ్మ అధికారులను కోరారు.

## బస్సులు సంఖ్య పెంచి ప్రయాణికుల కష్టాలు తీర్చండి..

**టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్,కు యూత్ కాంగ్రెస్ నాయకుల వినతి..**



**మందమర్రి,సెప్టెంబర్19(సూర్యరేఖ)** ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రం మార్కెట్ లో నిర్మించిన టిఎస్ఆర్టిసి బస్టాండ్ లోకి సరిపడా బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ మేరకు ప్రజల అవసరాలకు అనుగుణంగా మందమర్రి మార్కెట్ నుండి జిల్లా కేంద్రమైన మంచిర్యాలకు,రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వెళ్లే బస్సులు పట్టణ మార్కెట్ లో గల బస్టాండ్ లోకి వచ్చే బస్సుల సంఖ్య పెంచాలని మంచిర్యాల టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ సీరం జనార్దన్,కు మందమర్రి యూత్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ...మందమర్రి మార్కెట్ నుండి హైదరాబాద్ కి గత కొద్ది కాలం నుండి బస్సులు రావడం లేదని వాటిని పునరుద్ధరించాలని కోరామని తెలిపారు.నిరంతరం ప్రయాణించే స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని మందమర్రి మార్కెట్ నుండి మంచిర్యాలకు అదనంగా బస్సు వేయాలని,వీలుకాని పక్షంలో బెల్లంపల్లి నుండి మంచిర్యాలకు వెళ్లే బస్సులను ఉదయం మూడు, సాయంత్రం మూడు ట్రిప్పులు మార్కెట్ బస్టాండ్ లోనికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరామని తెలిపారు.సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ సీరం జనార్దన్ అతి త్వరలో మందమర్రి మార్కెట్ నుండి హైదరాబాద్ కు బస్సు వేస్తామని మార్కెట్ నుండి మంచిర్యాలకు ఒక ట్రిప్ బస్సుని పెంచుతామని,అలాగే మందమర్రి మార్కెట్లో ఉదయం 9 గంటలకు వెళ్లే మంచిర్యాల బస్సు 20 నిమిషాల పాటు మార్కెట్ బస్టాండ్ లోనే ఆపుతామని హామీ ఇచ్చారు.డిపో మేనేజర్ కు వినతిపత్రం అందించిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు రామసాని సురేందర్,ఎండి తౌసిఫ్,బొజ్జ గణేష్ రేగుంట కిరణ్,మేరుగు సతీష్,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కిగౌడ్ ని పరమర్శించిన షబ్బీర్ అలీ.



**కామారెడ్డి,సెప్టెంబర్19(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నిజామాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కిగౌడ్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన మధుగౌడ్ హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో షబ్బీర్ అలీ కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని షబ్బీర్ అలీ ఆకాంక్షించారు

# అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ ఏకకాలంలో జరగాలి

**పర్యావరణ పరిరక్షణ పౌరులందరి బాధ్యత..**
**ప్రతి పంటకు పర్యావరణ మార్పులు,వాటి ప్రభావాన్ని తట్టుకునే దుర్బలత్వం మ్యాపింగ్ చేయాలి..**
**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** అభివృద్ధి చెందిన దేశాలు పర్యావరణ పరిరక్షణ వైపు మొగ్గు చూపుతుంటే,అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నాయని అయితే అన్ని దేశాలు అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలుగా ఏకకాలంలో జరిగేటట్టు






చూసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు.తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా రెండు రోజులు పాటు 18,19 తేదీల్లో జరుగుతున్న" ఉద్యానరంగంపై పర్యావరణ మార్పులు" అనే జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వచ్చే 20,30 సంవత్సరాల పాటు కచ్చితంగా పర్యావరణ మార్పుల ప్రభావం ఉండనుందని అందుకు అనుగుణంగా పర్యావరణ నాణ్యతను కాపాడుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఆయన తెలిపారు.ఎర్త్ సమ్మిట్ ఈఎన్ఎఫ్సీసీ యుఎన్ఇపి తదితర చట్టాలకు అనుగుణంగా దేశంలో ఉన్న 42 రకాల నియమాల అనుగుణంగా అందరూ ప్రవర్తించాలని ఆయన అన్నారు.పర్యావరణం మార్పులు ప్రపంచవ్యాప్తంగా వస్తున్నాయని అయితే వాటిని తట్టుకునే దీటైన కార్యక్రమాలు స్థానికంగానే రావాల్సి ఉంది.అందరూ కలిసికట్టుగా ఈ కర్తవ్యానికి ముందుకు సాగాలని ఆయన కోరారు.దేశంలోని ప్రతి పంటకు పర్యావరణ మార్పులు వాటి ప్రభావాన్ని తట్టుకునే అంశాలు దుర్బలత్వం మ్యాపింగ్ చేయాలని అలాగే వాతావరణ ఆధారిత ఉద్యాన, వ్యవసాయ సలహాలను రైతులందరికీ చేర్చేలా విస్తరణ సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని




ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి చెప్పారు.

# సమస్యల నిలయంగా మోర్గి మోడల్ బాలికల వసతి గృహం





**వారం రోజుల నుండి మిషన్ భగీరథ నీరు బంద్..**
**హాస్టల్ ఆవరణలో అపరిశుభ్రత**
**నీటితో సతమవుతున్న విద్యార్థినిలు..**

**నాగల్ గిద్ద,సెప్టెంబర్19(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలం మోర్గిమోడల్ బాలికల వసతి గృహంలో సుమారు 60 మందికి పైగా విద్యార్థినిలు విద్యాభ్యాసం చేస్తుండగా అనేక సమస్యలతో సతమవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వసతి గృహంలో మిషన్ భగీరథ నీరు రాక గత పది రోజులు అవుతుండగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు.దీంతోపాటు పాటు హాస్టల్ లో ఉన్న వాటర్ ట్యాంకులోని నీటిలోపురుగులు ఉంటున్నాయని దీంతోపాటు హాస్టల్ ఆవరణలో పిచ్చి మొక్కలు విచ్చలవిడిగా ఉండటంతో విష సర్పాలులోపటికి వచ్చే అవకాశం ఉందని భయభ్రాంతులకు గురవు తున్నామని విద్యార్థినిలు వాపోతున్నారు. హాస్టల్ సిబ్బంది మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగు నీటి సమస్యతో పాటు హాస్టల్ ఉన్న సమస్యలను వెంటనే తీర్చాలని వారు కోరుతున్నారు.



# కోటకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంప్

**నారాయణపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి సశక్తు అభియాన్ మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించారు. నారాయణపేట ఎంపీడీవో సుదర్శన్,మెడికల్ ఆఫీసర్ ప్రతిభా భారతి మాజీ సర్పంచ్ జయలక్ష్మి, జి. ఎంపిటిసి శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి చాణిక్య రెడ్డి,క్యాంపు కార్యాలయంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు,శుక్రవారం నుండి వచ్చే అక్టోబర్1తేదీ వరకు ఈ క్యాంపులు కొనసాగుతాయని,ప్రజలు ఈ క్యాంప్ మెగా క్యాంపులను ఉపయోగించుకోవాలని సూచించారు. వారికి ఇలాంటి సమస్యలున్న ఇక్కడ స్పెషలిస్టులు వారి వ్యాధులను గుర్తించి వారికి ఉన్న వ్యాధులకు తగ్గట్టుగా పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.అందుకు ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజలు తమ ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు,అలాగే డెంటల్ మానసిక వ్యాధి నిపుణులు,జనరల్ ఫిజీషియన్,ఆర్తో పిడిషన్ ఇలాంటి స్పెషలిస్ట్ డాక్టర్లు కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుందని,ఈ క్యాంపులో కావలసిన వారికి అన్ని రకాలైన వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్టులు పాల్గొంటారని రోగులకు పూర్తిస్థాయి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్,సైకియాట్రి డాక్టర్ అజ్రా ఫాతిమా,డాక్టర్ నవ్య,దీప్తి సూపర్వైజర్ సరస్వతి ఫార్మసిస్ట్ వెంకటేష్,ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్,ఏఎన్ ఎం.అనురాధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్లరాజు,ప్రభంజన్ రావు,బిజెపి పార్టీ నాయకులు,కొంగరి రాములు,ప్రవీణ్, రామకృష్ణ,సాయికిరణ్,చెన్నప్ప యాదవ్,ఆశ వర్కర్లు,ప్రజలు పాల్గొన్నారు.




## పల్లెగడ్డ గ్రామస్తులు అధైర్యపడవద్దు..

**ఎం.పీ హామీ**



**నారాయణపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలం,పల్లెగడ్డ గ్రామాన్ని శుక్రవారం మహబూబ్ నగర్ ఎం.పీ.డీకే అరుణ సందర్శించారు.ఈ సందర్భంగా పల్లెగడ్డ గ్రామస్తులు అరుణమ్మతో మాట్లాడుతూ..36 మంది గ్రామస్తులకు వారి ఇండ్ల నిర్మాణాన్ని తొలగించాలని, దేవదాయశాఖ కార్యాలయం నుండి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిపారు.గ్రామస్థుల నుండి విషయం తెలుసుకున్న ఎం.పీ డీకే అరుణమ్మ గ్రామస్తులతో మాట్లాడుతూ...ఈ గ్రామం ప్రజలనుండి దేవాదాయశాఖ కమిషనర్,జిల్లా కలెక్టర్,తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని,మీకు నేను అండగ ఉంటానని గ్రామస్తులకు భరోసా కల్పించారు.


## దళిత మహిళ ఆత్మహత్యకు బాధ్యురాలైన కార్యదర్శిని సస్పెండ్ చేయండి..

**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య**




**రామాయంపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)** దళిత మహిళ ఆత్మహత్యకు కారకులైన పంచాయతి కార్యదర్శిని సస్పెండ్ చేసి నిష్పక్షపాతంగా వాచారణ చేయాలని,బాధిత కుటుంబానికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా కలెక్టర్,ను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.చేగుంట మండలం పొలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి స్రవంతి వేధింపులను భరించలేక ఆత్మహత్య చేసుకున్న దళిత మహిళ కొండి లక్ష్మీ కుటుంబాన్ని శుక్రవారం ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య పరామర్శించారు.75 ఏళ్ళ స్వతంత్ర భారతంలో దళితులపై కుల వివక్ష,అవమానాలు జరగడం బాధకరమన్నారు.లక్ష్మి ఆత్మహత్యకు గల కారణాలను ఆమె భర్త అంజయ్య కుటుంబ సభ్యులను గ్రామస్తులను పోలీసు,రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మురికి కాలువను శుభ్రం చేయాలన్న పాపానికి పంచాయతి కార్యదర్శి స్రవంతి కులం పేరుతో దూషించి,దాడి చేసి,కాళ్ళు మొక్కించుకొని పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడంతోనే నాబార్య లక్ష్మీ ఆత్మహత్య చెసుకుందని మాకు న్యాయం చేయాలని రోదిస్తూ కోరారు. మంచినీటి కొరతవుందని,మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని చెప్పిన కార్యదర్శి పట్టించుకొవడం లేదని వివరించారు.దళిత మహిళ లక్ష్మి ఆత్మహత్యకు కారణమైన పంచాయతి కార్యదర్శిని సస్పెండ్ చేయాలని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ చైర్మన్ కు విన్నవించారు.అధికారుల హామీ ప్రకారం బాధిత కుటుంబానికి భూ పంపిణి చేయాలని,లక్ష్మీ కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.వెంటనే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య వేంటనే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చెసి దళిత మహిళ లక్ష్మీ ఆత్మహత్యకు కారకురాలైన పంచాయతి కార్యదర్శి స్రవంతిని సస్పెండ్ చేసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సామాల అశోక్,కొండి స్వామి రామాయంపేట సిఐ చేగుంట ఎస్.ఐ,ఎంపిడిఓ,ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన సీఈవో ఎల్లయ్య..



**రామాయంపేట,సెప్టెంబర్19 (సూర్యరేఖ)**రామాయంపేట మండల ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పీఎం ఆవాస్ యాప్ సర్వేను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న పలు రికార్డులను క్షుణంగా పరిశీలించారు.పీఎం సర్వే విషయమై సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శాజీలోద్దీన్, మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితంలో విద్యతో పాటు క్రీడలు ప్రధాన పాత్ర





**క్రీడల ద్వారా మంచి సంబంధాలు ఏర్పడుతాయి..**
**ఉత్సాహంగా పాల్గొన్న బాలబాలికలు..**
**ఘనంగా ముగిసిన 69వ మండల స్థాయి క్రీడాపోటీలు..**
**క్రీడాకారులను బహుమతులు అందజేసిన చైర్మన్ భువనేశ్వర్ దాక్షాయని దంపతులు..**
**ఎంఈవో,టి.మనోహర్**

**షాద్ నగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** విద్యార్థుల మనో వికాశానికి క్రీడలు చాలా దోహదం చేస్తాయని ఎంఈవో,టి.మనోహర్ అన్నారు. 69వ స్కూల్ గేమ్స్ మండల స్థాయి క్రీడాపోటీలను ఎంఈవో ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి. ఈ పోటీలకు మండలంలోని వివిధ పాఠశాలల నుంచి బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పండుగ వాతావరణంలో రెండు రోజుల పాటు ఆసక్తికరంగా సాగిన పోటీల్లో ప్లేయర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. కబడ్డీ,ఖోఖో వాలీబాల్ సీనియర్స్,జూనియర్స్ బాల బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. చివరి రోజు విజేతలకు ఇండియన్ హైట్స్ స్కూల్ చైర్మన్ భువనేశ్వర్ దాక్షాయని దంపతులతో కలసి మనోహర్ బహుమతులు అందజేసి,సన్మానం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ భువనేశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని విద్యార్థులు ఇష్టమైన రంగాలలో రాణించాలని సూచించారు. అనంతరం విద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ...విద్యార్థి జీవితంలో విద్యతో పాటు క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని,క్రిడల ద్వారా మంచి సంబంధాలు ఏర్పడుతాయన్నారు. క్రీడలు విద్యార్థుల శారీరక,మానసిక వికాసానికి పునాదన్నారు.విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఆటలలోనూ ముందుకు రావాలని సూచించారు.గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే పోటీల నిర్వహణలో మౌలిక వసతులు కల్పించి సహకరించినందుకు పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినికి ఆయన ప్రత్యేకంగా అభినందించి ఘనసత్కారం చేశారు.క్రీడా రంగానికి సామాజిక బాధ్యతతో ముందుకు రావడం సమాజానికి ఆదర్శనీయమన్నారు. క్రీడలు కేవలం ఆటపాటలు కాదు అవి ఓర్పు క్రమశిక్షణ జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయన్నారు.విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడలలోనూ మేటి కావడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రతి ఆటలో గెలుపు,ఓటమి సహజమే కానీ క్రీడాస్ఫూర్తి మాత్రం జీవితానికి పాఠమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ హైట్స్ డైరెక్టర్స్ మహేష్,విశ్వేశ్వర్, జగదీశ్వర్ (ఎస్జిఎఫ్) షాద్‌నగర్ జోన్ సెక్రటరీ వి.బాలయ్య,జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్,లక్ష్మణ్ సంగీత సుజాత శ్రీలత చంద్రశేఖర్,రవికుమార్ నర్మద,రాధిక,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన లావణ్యగౌడ్..




**రామాయంపేట,సెప్టెంబర్19(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణానికి చెందిన తుజాల లావణ్య గౌడ్ ఆమె అనుచరులు తెలంగాణ జాగృతి సీనియర్ నాయకురాలు శైలజ గౌడ్ సమక్షంలో తెలంగాణ జాగృతిలోకి గురువారం చేరారు.తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా లావణ్య గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ జాగృతి సేవలను విస్తృతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.తెలంగాణ జాగృతిలో చేరినందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మరియు పార్టీ అనుచరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకురాళ్లు అనుచరులు,తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు.!

**ఏసిపి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు..**
**మూడు ఎక్సైజ్ కేసులు,మూడు గుట్కా కేసులు,13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు**




**షాద్ నగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** నిషేధిత గుట్కా అమ్మకాలు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,ఆరు బయట మద్యం సేవించడం లాంటి ఘటనలపై పట్టణంలో పోలీసులు శుక్రవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ సందర్భంగా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక చటాన్ పల్లి,రైల్వే గేట్, అదేవిధంగా బస్టాండ్ వద్ద భారీ సోదాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేయడంతో పాటు వారి వివరాలను సేకరించారు. అదేవిధంగా మూడు ఎక్సైజ్ కేసులు మూడు గుట్కా కేసులు మరియు 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నాలుగు ఆరుబయట మద్యం సేవించడం ఇలాంటి కేసులను ఈ సందర్భంగా నమోదు చేసినట్లు పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియాకు తెలిపారు.ఈ తనిఖీల్లో సిఐ విజయకుమార్,రూరల్ సీఐ నర్సయ్య,డిఐ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ సహా ఎస్సై,లు, ఏఎస్ఐలు,భారీ సిబ్బంది హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సైబరాబాద్ కమిషనర్,శంషాబాద్ డిసిపి అధికారుల ఆదేశాలతో నాకాబంది నిర్వహించినట్లు తెలిపారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా తెలియజేశారు..

# పశు వైద్య పట్టభద్రులు పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించండి

**2023-2024 సంవత్సరాలలో ఉత్తీర్ణత సాధించిన 524 మంది విద్యార్థులకు డిగ్రీలు,ప్రశంస పత్రాలు..**
**ప్రతిభ కనబరిచిన 18 మంది విద్యార్థులకు 25 బంగారు పతకాలు..**
**రాష్ట్ర గవర్నర్ కులపతి జిష్ణుదేవ్ వర్మ**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** పశు వైద్య వృత్తి చాలా భావోద్యాగలతో కూడుకున్నదని రాష్ట్ర గవర్నర్ కులపతి జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు.ఈ రంగాన్ని ఎంచుకున్న వారు పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రాజేంద్రనగర్‌లోని పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ కులపతి జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అంతకుముందు గవర్నర్ కు ఉపకులపతి జ్ఞాన ప్రకాష్ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం 2023-2024 సంవత్సరాలలో ఉత్తీర్ణత సాధించిన 524 మంది విద్యార్థులకు డిగ్రీలు,ప్రశంస పత్రాలు ప్రధానం చేశారు.వారిలో 16 మంది పీహెచ్ డి పట్టబద్రులు, 69 మంది మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్,439 మంది బ్యాచ్ లర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బండ్రీ,బీటెక్ డైరీ (టెక్నాలజీ),బ్యాచ్ లర్ ఆఫ్ ఫిషరీ సైన్స్ పట్టబద్రులు ఉన్నారు.ప్రతిభ కనబరిచిన 18 మంది విద్యార్థులకు 25 బంగారు పతకాలు,2 ఉత్తమ ఉపాధ్యాయులకు బంగారు పథకాలు ప్రధానం చేశారు.స్నాతకోత్సవంలో రాజస్థాన్ నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ డాక్టర్ మీనిష్ షా,రిజిస్టర్ ప్రొఫెసర్ శరత్ చంద్ర,డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ కిషన్ కుమార్,డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్



సతీష్ కుమార్, ప్రొఫెసర్ సత్యనారాయణ,లు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో బీజేపీ బలోపేతానికి కృషి..

**మైలార్‌దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్19(సూర్యరేఖ)** బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయడం జరుగుతుందని మైలార్‌దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.శుక్రవారం భాజపా నాయకులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ సీనియర్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షులు ఎన్.రామచందర్ రావును భాజపా రాష్ట్ర కార్యాలయంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్‌లో జరగబోయే పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు,జరగబోయే కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానికంగా పార్టీ బలంగా ఉందన్నారు.ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్,ఓబీసీ రాష్ట్ర నాయకుడు ఆడికే రాజు,ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి,ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మరాజు నర్సింహ,గుదూరి అంజి,సామా రాహుల్ రెడ్డి,రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ టీయు రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేద్దాం

**రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సిద్ధ రాములు**

**కామారెడ్డి,సెప్టెంబర్19(సూర్యరేఖ)**వచ్చేనెల 11వ తేదీల్లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్టియు రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేద్దామని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సిద్ధ రాములు ఒక ప్రకటనలో తెలిపారు.మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో దేశాయ్ బీడీ సెంటర్లో గోడ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ...అక్టోబర్ 11,12వ తేదీల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక



సంఘం బిఎల్టియు రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు కోరారు

# బీఆర్ఎస్ పై ఆరోపణలు కాంగ్రెస్‌కు తగదు

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,సెప్టెంబర్19(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ వారు వెల్లిబుచ్చిన అభిప్రాయం చాలా హాస్యాస్పదంగా ఉందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ పురపాలక సంఘ పరిధిలో సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన సమాచారం ప్రకారం ఎవరు అక్రమార్కుల్లో ఎవరు సక్రమార్కుల్లో తేట తెల్లమవుతుందని అన్నారు. తద్వారా ఎవరి ప్రోద్భలంతో చెరువులు కుంటలు నాలాలు,పార్క్ స్థలాలు,సెప్టిక్ ట్యాంక్ స్థలాలు ఆలయ స్థలాలలో అక్రమ కట్టడాలు ఆక్రమణలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరికి వాస్తవాలు తెలుసన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇకపోతే సీతారాం ధూళిపాళ అనే వ్యక్తి తెలంగాణ అభిమానిగా 2014,2018 ఎన్నికలలో అప్పటి బీఆర్ఎస్ పార్టీకి పనిచేసిన విషయం మణికొండ పురపాలక సంఘం పరిధిలోని ప్రజానీకానికి తెలిసిన విషయమేన్నారు. అన్ని తెలిసి సీతారాం ధూళిపాళ వ్యక్తిత్వం తెలిసిన తరువాతనే వారిని 2018 లో మొదలు అన్ని కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అటు పిమ్మట పంచవటి కాలనీ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిన సంగతి జగమెరిగిన సత్యమని తెలిపారు.ముందుకు సాగుతున్న కొంత మంది చాదస్తులకు ఏమి చెప్పినా వినబడదన్నారు. ఆ తరువాత 2023లో జరిగిన రాజేంద్రనగర్ శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మణికొండలో మెజారిటీ తీసుకురావడంలో కీలక పాత్ర వహించినా దురదృష్టవశాత్తు గెలిచిన శాసనసభ్యుడు పార్టీ మారినా కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా రాజీనామా చేసి ఆపత్కాలంలో స్థానిక పార్టీ పగ్గాలు చేపట్టిన పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళను ఏ విషయంలో తులనాడిన ఊరుకునేది లేదని తెలిపారు.గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్రజా ప్రయోగపనులు చేయడమే కానీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని దోచుకోలేదనీ విర్రవీగలేదనీ తెలియపరిచారు.స్థానిక కాలనీ సంఘాలను అడ్డు పెట్టుకొని 2023 ఎన్నికలలో ఎవరి డబ్బుతో ఎవరు చిందులు విందులు వినోదాలు చేయించారో,చేసుకున్నారో ఒక్కసారి కాంగ్రెసు ముసుగులో ఉన్న సదరు స్థానిక అసోసియేషన్ నాయకులు మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ,అన్ని విషయాలు మణికొండ ప్రజానీకానికి సవివరముగా తెలుసనీ గుర్తించవలసిందిగా తెలిపారు.ది సిటిజన్స్ కౌన్సిల్ అనే సంస్థ ద్వారా సమకాలీన ప్రజలకు సామాజిక సేవ,రాజకీయ అవగాహన అనుబంధంగా, ప్రజాస్వామ్య బద్దంగా వెలసిన సంస్థ,కానీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంత మంది నాయకులు సమాజ సేవ పేరుతో సంస్థలు పెట్టి పని చేస్తున్న విషయాలు గ్రహించకుండా కొద్ది మంది కాలనీ సంఘాల ముసుగులో కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్న విషయం తేట తెల్లమవుతుందని,పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతూ,తనని ఎవరు గమనించట్లేదన్న చందాన ఉందన్నారు.మహాత్మా గాంధీ పార్కులో వినాయకుని పూజ పేరుతో అల్కాపూర్ గణేష్ మండల సంస్థను నిర్వహిస్తూన్న కాంగ్రెస్ స్థానిక అధ్యక్షుడుగా జితేందర్ మెరుగు గురివింద గింజ మాదిరి పలుకడం వింతగా ఉందని ఆశ్చర్యపడినట్లు తెలిపారు.తదుపరి ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి నరసింహం అలియాస్ వంశీ ఏమో స్నేహం పేరుతో కాంగ్రెస్ ముసుగులో,స్థానిక అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి దిండి శ్రీనివాస్ ఏమో కాంగ్రెసు పార్టీ నాయకుడిగా కొనసాగుతూ రాజకీయం చేస్తూ స్థానిక అసోసియేషన్ లో ముఖ్య భూమిక పోషిస్తున్నట్లు స్థానికులు అభిప్రాయం తెలుపుతున్నారు.అందుకు అనవసర విషయాలలో తలదూర్చక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని హితబోధ చేశారు.అధికారం ఉంది కదా అని విర్రవీగితే ఓడలు బళ్ళు,బళ్ళు ఓడలైన సంగతి చరిత్ర పుటలు తిరగేస్తే తెలుస్తుందన్నారు.అభివృద్ధిని అడ్డుకోవడం అంటే అక్రమ కట్టడాలను,ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన భూములు ఆక్రమణలకు గురి కావడం,ఎఫ్టిఎల్ బఫర్ జోన్లలో భవనాలను నిర్మించడం,ఒక రోడ్డుకు వేసిన ఎస్టిమేట్ ను ఇంకొక రోడ్డుకు వాడుకోవడం,ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరించడం లాంటి కార్యక్రమాలు ప్రశ్నించడమేనా? మీ తాటాకు చప్పుళ్ళకు భయపడకుండా గతంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూన్నామని ఇకముందు ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.అంతేకాదు ఎవరైతే అధికారాన్ని అడ్డం పెట్టుకొని కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారో ఎవరైతే వీటిని ప్రోత్సహిస్తున్నారో ఎవరైతే కాలనీ సంఘాల పేరుతో రాజకీయం చేస్తున్నారో వారి అందరి పేర్లు మా పింక్ బుక్ లో వ్రాయడం జరుగుతుందని అధికారం కాలం ఎప్పుడూ ఎవరి ఒకరి సొత్తు కాదనీ,అన్ని సమస్యలకు కాలమే పరిష్కరిస్తుందని,కాలమే శిక్షిస్తుందనీ తెలుసుకొని తెలుసుకోవాలని తెలిపారు.

# దేశ రాష్ట్ర నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**కామారెడ్డి,సెప్టెంబర్19(సూర్యరేఖ)** దేశ రాష్ట్ర నిర్మాణంలో గురువుల పాత్ర ఏనా లేనిదని,చదువు లేనిదే భవిష్యత్తు లేదని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రైవేటు స్కూల్స్ యజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.శ్రీరాముడు శ్రీకృష్ణుడు కూడా గురువులను ఆశ్రయించి విజయం సాధించాలని ఆయన అన్నారు.గురువుల పాత్ర గొప్పదని, గురువులు చూపిన బాటలో నడిచినందుకు క్రమశిక్షణకు అమలుపరచుకున్నందుకు ఇంతటి స్థాయికి ఎదిగామని గుర్తు చేశారు.గురువులంటే భయం భక్తి ఉండేదన్నారు విద్యార్థుల భావితరాలకు తీర్చిదిద్దేది గురువులని,దేశం పటిష్టంగా తయారు అవ్వాలంటే,అభివృద్ధి చెందాలంటే గురువుల పాత్ర ఉంటుందన్నారు. చదువుతో పాటు మన సాంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్కూలు కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు.వ్యవసాయ కళాశాల మంజూరు అయ్యిందని,త్వరలోనే ప్రారంభం కానుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రభుత్వం పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు పాత్ర ఎంతో ఉందని ఆయన తెలిపారు.అవార్డు బాధ్యతను మరింత పెంచుతుందని,నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అర్బన్ ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ...బావి భారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని, అలాంటి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం వారిలో ప్రోత్సహికలిగిస్తుందని అన్నారు.నిజామాబాద్ అర్బన్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం సీఎం దృష్టికి తీసుకు వెళ్లామని,25 ఎకరాల స్థలం లేదని,సీఎం దృష్టికి తీసుకువెళ్లి 15 ఎకరాలు ఏర్పాటు అయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ అంకిరెడ్డి, రాజారెడ్డి డిఈఓ అశోక్,మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి,పీసీసీ డెలిగేట్ సభ్యులు నాగేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాల రత్నాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,తస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్రావు,రాష్ట్ర కోశాధికారి జయసింహగౌడ్,తస్మా జిల్లా అధ్యక్షులు నిత్యానందం,జనరల్ సెక్రెటరీ అరుణ్,ప్రోగ్రాం కన్వీనర్ నరసింహారావు,ధర్మరాజుతోపాటు వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే దేశ భవితవ్యానికి పునాది

**బాల్యం భవిష్యత్తుకు బాటలు వేద్దాం**

**సేవాభావం లయన్స్ క్లబ్ లక్ష్యం కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**



**కోరుట్ల :** నేటి బాలలే రేపటి భారత దేశ భవితవ్యానికి పునాది అని, బాల్యం భవిష్యత్తుకు బాటలు వేసేందుకు లయన్స్ క్లబ్ సేవా భావనీతో పని చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోరుట్ల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా ఏసుకొని గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువుల వితరణ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ సేవే లక్ష్యం గా పెట్టుకొని లయన్స్ క్లబ్ పని చేస్తుందని ఇందులో భాగంగా గడ్డమీది ఎల్లయ్య గౌడ్-పుష్ప స్మారకార్థం కుమారుడు,కోడలు సునీల్ కుమార్- లహరి సేవా దృక్పథంతో కోరుట్ల ఏసుకొని గుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులు, అంగన్ వాడీ చిన్నారులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు,గ్లాసులు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ గంటుక సురేష్ బాబు, ఆడెపు మధు, అజయేందర్ రావు, ధనంజయ్, గాజంగి నాగభూషణం, కేజీ కృష్ణ, పుప్పాల ప్రభాకర్, భూనీరెడ్డి పడాల నారాయణ గౌడ్, గంగుల రాజ శేఖర్, కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాస రావు, ప్రధానోపాధ్యాయులు అజయ్, టీచర్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్స్ లో 16 నెలలుగా చెల్లించని మెస్ బిల్లులు.. మూసివేసి దశగా హాస్టళ్ళు

**28 నెలలుగా చెల్లించని హాస్టల్ అద్దె భవనాలు అద్దె**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్ :** గత 16 నెలలుగా ఎస్టీ హాస్టల్స్ లో మెస్ బిల్లులు చెల్లించడం లేదని, అలాగే .. 28 నెలలుగా హాస్టల్ అద్దె భవనాలు అద్దె చెల్లించడం లేదని,దీనితో హాస్టళ్ళు మూసివేసి దశ లో ఉన్నాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్ తో కలిసి మాట్లాడారు.16 నెలల నుంచి రాష్ట్రంలోనే ఎస్టీ హాస్టల్స్, మెస్ బిల్లులు కూరగాయల చిల్లులు నిత్యవసర వస్తువులు చిల్లులు డబ్బులు చెల్లించబడలేదు. దీని మూలంగా హాస్టల్లో నిర్వహింది లేక ఇబ్బంది గురియితునారు హాస్టల్ వార్డెన్లు విద్యార్థులు ఇబ్బంది కలగకుండా అప్పులు తెచ్చి హాస్టల్లోనూ అతి కష్టంగా నిర్వహిస్తున్నారు కానీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం లేదు అప్పులకు వడ్డీలు కట్టలేక కూరగాయలు మాంసం గుడ్లు ఇతర నిత్యవసర వస్తువులు సప్లై చేసిన వారికి డబ్బులు ఇవ్వక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నరు..ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టల్ అని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి అద్దె భవనాలు యజమానులకు గత 28 నెలలుగా అద్దె బిల్లులు చెల్లించడం లేదు టోకెన్లు కూడా జారీ చేశారు కానీ బిల్లులు పాస్ చేయడం లేదు దీని మూలంగా ట్యాంకులో అప్పులు తెచ్చి భవనాలు కట్టిన వారికి బ్యాంకు చేస్తులు కట్టకపోవడంతో బ్యాంకుల భవనాలు స్వాధీనం చేసుకొని వేలం వేస్తాం అంటున్నారు.రాష్ట్రంలో ఎస్టీ కాలేజ్ హాస్టల్ లో సరిపోను లేక హాస్టల్ సీట్లు దొరకక చాలామంది గిరిజన బిడ్డలు చదువు కు దురమవుతున్నారన్నారు.50 వా కాలేజీ హాస్టల్స్, 100 ఃఅ కాలేజీ హాస్టల్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.వవ సమావేశం లో గుజ్జ కృష్ణ,అనంతయ్య,నంగగోపాల్,శివకుమార్ యాదవ్,రవి యాదవ్,నరేష్ గౌడ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, స్వచ్ఛత మనందరి భాధ్యత

**స్వచ్ఛత హి సేవా పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల :** ప్రస్తుత జీవన విధానంలో ఆరోగ్యం స్వచ్ఛతను పాటించడం మనందరి బాధ్యత అందుకే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్లో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఎవరి కుటుంబం పరిధిలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దాదాపు దరిచేరవని తెలిపారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్ర తతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. స్వచ్ఛత హీసేవా కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు జగిత్యాల జిల్లాలోని అన్నీ గ్రామలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు చెత్త నిల్వ ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రంగా,పాఠశాలలు, ఏడబ్యూసి, పీహెచ్సి, మార్కెట్, పబ్లిక్ ప్లేసేస్, దేవాలయాలు, శుభ్రపరచడం, ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు పరిశుభ్రతా అవగాహన కార్యక్రమాలు, ఎం పి హెచ్ డబ్ల్యూ లకు హెల్త్ క్యాంపస్ లు నిర్వహించడం, సింగల్ యుజ్ ప్లాస్టిక్ నష్టాల గురించి వివరించారు.అక్టోబర్ 2 గాంధీ జయంతి ని ఉత్సవంలా జరపాలని తెలిపారు. సెప్టెంబర్ 25న ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమాన్ని అందరు కలిసి ఒక గంట శ్రమదానంతో గ్రామంలోని ప్రజా స్థలల్లో చెత్తను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఆర్డీవో రఘువరన్, ఎస్బిఎం కన్సల్టెంట్ లు ఎం.హరిణి, జి. చిరంజీవి లు పాల్గొన్నారు .

## సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతి పై ఎస్పీ సమీక్ష సమావేశం**

**జగిత్యాల :** సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆన్నారు.జిల్లాలో నమోదు ఆయన సైబర్ నేరాల కేసుల విచారణ, దర్యాప్తు వేగవంతం చేయడం లక్ష్యంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా లో నమోదు అవుతున్న సైబర్ నేరాల సంఖ్య , సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల పట్టివేత,బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ప్రతి పోలీస్ అధికారి సైబర్ నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి వెంటనే కేసు నమోదు చేసి, బాధితుల డబ్బులు ఫ్రీజ్ చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో లో నమోదైన సైబర్ క్రైమ్ కేసుల ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని సి.ఐ లకు సూచించారు. అలాగే జిల్లా సైబర్ సెల్ తో ప్రతి పోలీస్ స్టేషన్ అదికారులు సమన్వయం తో పని చేయాలని,తాజా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాకింగ్, లాటరీ మోసాలు, ఉద్యోగాల పేరుతో డబ్బులు దోచుకోవడం వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రజల్లో మరింత ప్రచారం చేయాలని అన్నారు.పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన సదస్సులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్,రామ్ నరసింహా రెడ్డి,సుధాకర్, కరుణాకర్,రవి, సైబర్ క్రైమ్ ఎస్.ఐ కృష్ణ, సైబర్ క్రైమ్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 22 నుండి దుర్గదేవి శరన్నవరాత్రోత్సవాలు

**పొలాస ఆలయంలో కరపత్రం ఆవిష్కరించిన నిర్వాహకులు**

**జగిత్యాల :** దసరా నవరాత్రి ఉత్సవాళ్ళో భాగంగా ఈనెల 22 న దుర్గమాతాలను ప్రతిష్టించనుండగా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేస్తున్నారు.శుక్రవారం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రీలలితా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.జగిత్యాలతో పాటు కోరుట్లలో దుర్గమాత విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దనుండగ జిల్లా వ్యాప్తంగా దేవి విగ్రహాలను అక్కడినుంచే కొనుగోలు చేస్తూన్నారు.దసరా నవరాత్రి ఉత్సవాల కోసంబుగ్గారం మండలంలోనిచందయ్యాపల్లెలో యువకులు మొదటి సారి దుర్గమాతాను నెలకొల్పి ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో నవదుర్గ, జయదుర్గ, వనదుర్గ, కనకదుర్గ, విజయదుర్గ తదితర పేర్లతో నిర్వాహకులు దుర్గమాతాను నెలకొల్పి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ అమ్మవారిని తొమ్మిది రోజులపాటు కొలిచి దసరా పండుగనాడు నిమజ్జనం చేస్తారు.అందులో భాగంగా బుగ్గారం, చిన్నాపూర్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, మల్యాల, గొల్లపల్లి, పెగడపల్లి మండలం బతికేపల్లి, జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దుర్గదేవిని ప్రతిష్టించనున్నారు.ప్రతి ఏటా అమ్మవారి ఉత్సవాలను పొలాస ఆలయంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప మాట్లాడుతూ లలితామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి అన్నీ ఏర్పాట్లు చేశామని రోజుకో రూపంలో అమ్మవారిని అలంకరణ చేస్తామన్నారు.22 న బాల త్రిపుర సుందరిగా, 23 న గాయత్రి దేవిగా, 24న మీనాక్షి దేవిగా, 25 న అన్నపూర్ణ దేవిగా 26 న మహాలక్ష్మి దేవిగా, 27 న లలితా త్రిపుర సుందరిగా, 28 న మహచండి దేవిగా, 29 న సరస్వతీ దేవిగా, 30 న దుర్గదేవిగా, అక్టోబర్ 1 న కాళికాదేవిగా, 2న రాజరాజేశ్వరి దేవిగా అమావారిని అలంకరణ చేయగా భక్తులకు దర్శనమిస్తారని స్వరూప తెలిపారు.ఆలయాకమిటి సభ్యులు, ట్రస్టి సభ్యులు ఉత్సవాళ్ళో పాలుపంచుంటారన్నారు.లలితసాహస్రణామ పారాయణం గావించిన సుహాసినిలు శ్రీచక్రాలకు కుంకుమ పూజలు చేశారు

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,